మీ ఆత్మీయులలో... స్నేహితులలో... సన్నిహితులలో... ఎవరికైనా... ఎలాంటి శుభ సందర్భమైనా
మీ హృదయపూర్వక శుభాకాంక్షలు...
విజయభాను ద్వారా అందించండి!
విజయభాను
# 9-3-17, PITHAPURAM COLONY , VISAKHAPATNAM-530 003
❖ Phone : 2564353, Fax : 0891-2569004

# విజయభాను



Star Facilities with Economic Price @ 1399/-
Hotel VB Grand
Centrally located with good hospitality
9-3-17, Beside NH-5,
Opp. Automotive Manufacturers, Pithapuram Colony,
Visakhapatnam-3 ✆ : 07680-995759, 0891-2750555

విశాఖపట్నం, బుధవారం 08-11-2017 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 41 సంచిక : 55 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## రెండో రోజు ప్రజాసంకల్ప యాత్రలో జగన్‌కు

# జననీరాజనం

- అడుగడుగునా హారతులు.. ముగ్గులతో స్వాగతాలు!
- 2వ రోజువేంపల్లి క్రాస్‌రోడ్డులో పార్టీ జెండా ఆవిష్కరణ
- చంద్రబాబు మమ్మల్ని మోసం చేశారు!
- జగనన్నకు ప్రజల వేడికోలు
- రైతులు, మైనారిటీలతో వైఎస్ జగన్ భేటీ





వేంపల్లి: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రజాసంకల్ప యాత్ర రెండో రోజు మంగళవారం వేంపల్లిలో కొన సాగింది. ప్రజలతో సమస్యలు తెలుసుకునేందుకు, జనంతో మమేకమయ్యేందుకు నడచి వస్తున్న రాజన్న తనయుడు జగనన్నకు అడుగడుగునా ప్రజలు నీరాజనం పడుతున్నారు. మహిళలు, విద్యార్థులు, యువత ఇలా అన్ని వర్గాల ప్రజలు వైఎస్ జగన్ పాదయాత్రలో భాగం అవుతున్నారు. వైఎస్ జగన్ వెంట అడుగులో అడుగు వేసి నడుస్తున్నారు.

### వేంపల్లి క్రాస్‌రోడ్ వద్ద జెండా ఆవిష్కరణ

వేంపల్లి శివారు నుంచి పాదయాత్రగా వేంపల్లి క్రాస్‌రోడ్డుకు వచ్చిన వైఎస్ జగన్‌కు అశేషమైన జనవాహిని ఘనస్వాగతం పలికింది. వైఎస్ జగన్‌ను చూసేందుకు ప్రజలు పోటెత్తడంతో వేంపల్లి క్రాస్‌రోడ్డు జనసంద్రంగా మారింది. పెద్దసంఖ్యలో తరలివచ్చిన ప్రజలను ఆప్యాయంగా పలుకరిస్తూ.. ప్రజలందరికీ అభివాదాలు చేస్తూ ముందుకు కదిలిన వైఎస్ జగన్ వేంపల్లి క్రాస్‌రోడ్‌లో పార్టీ జెండాను ఆవిష్కరించారు.

### ముగ్గులు.. హారతులతో..! ఘన స్వాగతం..

పాదయాత్ర చేస్తున్న వైఎస్ జగన్‌కు వేంపల్లిలో అడుగడుగునా ఘనస్వాగతం లభించింది. రోడ్లపై ముగ్గులేసి.. హారతులతో మహిళలు స్వాగతం పలికారు. వైఎస్ జగన్ పాదయాత్రలో మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొంటున్నారు. ఓ మహిళ వికలాంగుడైన కుమారుడ్ని జగన్ వద్దకు తీసుకొచ్చి ఆశీర్వదించాలని కోరారు. గతంలో తనకు పెన్షన్ వచ్చేదని, కానీ ఇప్పుడు తొలగించారని తరువాయి 2లో

## సృజనాత్మక ఆవిష్కరణలకు సైన్స్‌కాంగ్రెస్ వేదిక కావాలి

### రాష్ట్ర మంత్రి గంటా శ్రీనివాసరావు



విశాఖపట్నం: విశాఖ నగరంలో మూడు రోజుల పాటు నిర్వహిస్తున్న ఆంధ్రప్రదేశ్ సైన్స్ కాంగ్రెస్ సమాజానికి, రైతులకు, నిరుపేదలకు ఉపయోగపడే తరువాయి 2లో

## పోలవరంపై అభ్యంతరాలుంటే తెలపండి

### కేంద్రానికి రూ.25వేల జరిమానా



దిల్లీ: పోలవరం ప్రాజెక్టు నిర్మాణంపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ ఒడిశా దాఖలు చేసిన కేసులో తమకు కూడా అవకాశం కల్పించాలని కోరుతూ తెలంగాణ, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలు సుప్రీంకోర్టులో ఇంప్లీడ్ పిటిషన్లు దాఖలు చేశాయి. అయితే తరువాయి 2లో

## మురికివాడల అభివృద్ధికి సిఎస్ఆర్ నిధులు మంజూరు చేయండి

### హెచ్‌పిసిఎల్‌కు సూచించిన టీఎస్సార్

విశాఖపట్నం: విశాఖపట్నం నగరంలో మురికివాడల అభివృద్ధికి కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబులిటీ (సిఎస్ఆర్) నిధులు మంజూరు చేయాలని హెచ్‌పిసిఎల్ అధికారులకు రాజ్యసభ సబార్డినేట్ లెజిస్లేషన్ కమిటీ చైర్మన్ డాక్టర్ టి. సుబ్బరామిరెడ్డి సూచించారు. మంగళవారం రాజ్యసభ సబార్డినేట్ లెజిస్లేషన్ కమిటీ హెచ్‌పిసిఎల్ రిఫైనరీని సందర్శించింది. ఈ సందర్భంగా అధికారులతో జరిగిన సమావేశం అనంతరం టి. సుబ్బరామిరెడ్డి తరువాయి 2లో



## ఆర్థిక వ్యవస్థకు, ప్రజాస్వామ్యానికి ఇది బ్లాక్ డే

అహ్మదాబాద్: నోట్ల రద్దు, జీఎస్టీలను రూపొందించిన తీరు సరిగా లేదని, వాటిని తొందరపాటుగా అమలు చేశారని మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అన్నారు. ఇవాళ ఆయన అహ్మదాబాద్‌లో వ్యాపారవేత్తల సదస్సులో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. నోట్ల రద్దు అనేది వ్యవస్థీకృత లూటీ అని ఆయన మళ్లీ గుర్తు చేశారు. మన ఆర్థిక వ్యవస్థకు, మన ప్రజాస్వామ్యానికి నోట్ల రద్దు అనేది బ్లాక్ డే అని మన్మోహన్ అన్నారు. ప్రపంచంలో ఏ ప్రజాస్వామ్య దేశం ఇలాంటి నిర్ణయం తీసుకోలేదన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల వల్ల కేవలం చైనా మాత్రమే లాభపడిందని, ఎందుకంటే ఈ ఏడాది దిగుమతులు పెరిగాయని ఆయన విమర్శించారు. డిమానిటైజేషన్, జీఎస్టీ వల్ల సూరత్, వాపి, మోర్బీ తరువాయి 2లో

## జగన్ చరిత్ర జగతికంతా తెలుసు

- ప్రజలను తప్పుదోవ పట్టించేందుకే పాదయాత్ర
- ఆర్థిక నేరస్థుడి నోట ప్రత్యేక హోదా మాట
- ఏపీ ఆర్థిక మంత్రి యనమల



అమరావతి: జగన్ ఆర్థిక నేరాలు తెలుగు ప్రజలకు తెలిసిందేనని.. ప్యారడైజ్ పత్రాల ద్వారా ఇప్పుడు ప్రపంచానికి తెలిసిందని ఆంధ్రప్రదేశ్ ఆర్థికశాఖ మంత్రి యనమల రామకృష్ణుడు అన్నారు. 714 మంది భారతీయ ఆర్థిక నేరగాళ్లలో జగన్ ప్రత్యేక స్థానం పొందారని ఎద్దేవా చేశారు. ప్రజలను తప్పుదోవ పట్టించేందుకే జగన్ పాదయాత్ర చేపట్టారని ఆరోపించారు. ఒక ఆర్థిక నేరస్థుడు, పన్ను ఎగవేతదారుడు పాదయాత్ర చేసినట్లు చరిత్రలో లేదన్నారు. పాదయాత్ర మధ్యలో కోర్టు తరువాయి 2లో

## స్కల్ప్చర్ పార్క్‌ను అందంగా తీర్చి దిద్దండి

- పూర్ణామార్కెట్ జంక్షన్-ఇసుకకొండ రోడ్డుకు ప్రతిపాదనలు
- సుబ్బలక్ష్మి కళ్యాణమండపం సందర్శన
- ఫుట్‌పాత్‌లు, రహదారులు సక్రమ నిర్వహణ
- పారిశుధ్యం సుందరీకరణ పనులపై శ్రద్ధ చూపండి
- జివిఎంసి కమిషనర్ హరినారాయణన్


విశాఖపట్నం: బీచ్‌రోడ్డులోని స్కల్ప్చర్ పార్క్‌ను అందంగా తీర్చిదిద్దాలని జీవీఎంసీ కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు. క్షేత్ర పర్యటనలో భాగంగా మంగళవారం ఆయన బీచ్‌రోడ్డు, పూర్ణామార్కెట్ జంక్షన్, ఇసుకకొండ సత్యనారాయణ దేవాలయం ప్రాంతాలను సందర్శించి పలు సూచనలు తరువాయి 2లో





శుభాకాంక్షలు
గీతం యూనివర్సిటీలో పి.హెచ్.డి. పూర్తిచేసుకొని డాక్టరేట్ పట్టాను అందుకుంటున్న మా సందీప్ పంచకర్ల కు హృదయపూర్వక అభినందనలు
సందీప్ పంచకర్ల
MBA. Phd
మిత్రులు, శ్రేయోభిలాషులు

## టేకిట్ ఈజీ



పనామ పత్రాల్లో కూడా మీ పేరు ఉంది... ఇందులో లేకపోవడం ఏంటీ... నాకు చాలా నామోషీగా ఉంది !!

శాస్త్ర పరిశోధనల బలోపేతానికి

## 'వజ్ర' పథకం

### గీతం 'వర్సిటీ స్నాతకోత్సవంలో డిఎస్‌టి కార్యదర్శి వెల్లడి

సాగర్‌నగర్: ప్రపంచంలోని మొదటి అయిదు సైంటిఫిక్ పవర్ దేశాలలో భారతదేశాన్ని ఒకటిగా చేయడానికి భారత ప్రభుత్వం సైన్స్, టెక్నాలజీ, ఇన్నోవేషన్ (ఎస్‌టిఐ) విధానాన్ని అమలులోకి తీసుకు రోబోతోందని ముఖ్యంగా ప్రపంచ ప్రఖ్యాత శాస్త్రవేత్తలను ఆకర్షించి సంయుక్త అధ్యయనాలను చేపట్టడానికి వజ్ర (విజిటింగ్ అడ్వాన్స్‌డ్ జాయింట్ రీసెర్చ్ ఫ్యాకల్టీ) పేరిట కొత్త తరువాయి 2లో

శ్రీ సంపత్ విద్యానికేతన్
SRI SAMPATH VIDYANIKETAN
(Recognised by Govt. of A.P)
Nursery to Xth Std. ENGLISH MEDIUM
Sampath Nagar, Lankala Palem,
Visakhapatnam - 531019
CH. R.M. CHARY (Principal)
Cell: 8374119555
8523046928



Managed by: SANTHI EDUCATIONAL SOCIETY
Regd. No.: 166/2004
LANKALAPALEM



Bonda Appa rao (Chairman)



Bonda Sridhar (Principal)

# జోనల్ కమిషనర్ బి.సన్యాసి నాయుడు 12వార్డులో పర్యటన



భీమినిపట్నం : భీమినిపట్నంలో 12 వార్డు లో జోనల్ కమిషనర్ బి.సన్యాసి నాయుడు, జోనల్ సిబ్బందితో సందర్శించారు. ఈ ప్రాతంలో అవసరమైన మురుగునీరు పోవుటకు కాలువలు రోడ్డులు లేనందు వలన ప్రజలు అంటురోగాలు ప్రబలే అవకాసం ఉన్నందున. సదరు ప్రాంతము అంతా ప్రైవేట్ స్థలము అయినందున వారికి అవగహన కలిపించి కాలువలు రోడ్డులు వేయడం వలన అంటురోగాలు రావని వారికీ తెలిపారు. వారు అంగీకారంతో కాలువలు రోడ్డులునిర్మాణానికి అంచనాలు తయారు చేసి తదుపరి చరియలు చేపట్టాలని సంబందిత సిబ్బందికి జోనల్ కమిషనర్ బి.సన్యాసి నాయుడు అదేశించారు. ఇందులో టి.డి.పి నాయకులు కె రమేష్ జోనల్ సిబ్బంది పాలుగున్నారు.

# ఎస్సీ వర్గీకరణపై స్పష్టమైన ప్రకటన చేయాలి



పిఠాపురం : మాదిగల చిరకాల కోరిక ఎస్సీ వర్గీకరణపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టమైన ప్రకటన చేయాలని పిఠాపురం నియోజకవర్గ ఎమ్మార్పీయస్ ఇన్‌ఛార్జ్ కొమ్ము చినబాబు డిమాండ్ చేశారు. స్థానిక మున్సిపల్ గెస్ట్ హౌస్ నందు ఎమ్మార్పీయస్, రెల్లి నాయకుల ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడిపై సమావేశం నిర్వహించారు. ఎస్సీ వర్గీకరణ జరిగితే 59 ఉప కులాలకు న్యాయం జరుగుతుందని ఈ పోరాటంలో ప్రాణ త్యాగం చేసిన దరసాల భారతి మాదిగకు తొలుత నివాళు లు అర్పించారు. తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న స్పష్టమైన నిర్ణయానికి తాము హర్షం వ్యక్తం చేస్తున్నామని, ఇప్పటికైనా ఎపి ముఖ్యమంత్రి ఎస్సీ వర్గీకరణపై నిర్ణయం గైకొనవాల్సిఉందన్నారు. ప్రభుత్వం ఎన్ని ఆటంకాలు సృష్టించినా ఎమ్మార్పీయస్ కార్యకర్త లు ఉద్యమంలో వెనుకంజ వేయకడదని ఈ నెల 15న కాకినాడ కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో పిఠాపురం మండలం యువసేన నాయకుడు సవరం సుబ్బారావు, గొల్లప్రోలు, యు.కొత్తపల్లి ఎమ్మార్పీయస్ నాయకులు తాతపూడి సత్యనారాయణ, ద్రాక్షారపు చంద్రరావు, పిఠాపురం పట్టణ నాయకులు గొడిచెర్ల బాలరాజు, పెదపాటి బాబు, వేమగిరి సత్యనారాయణ, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు జి.నాగేశ్వరావు, బి.దుర్గారావు, పి.అప్పారావు, వై.అన్నవరం, రెల్లి మహిళా నాయకురాళ్లు పట్టా లక్ష్మి, అన్నపూర్ణ, రాజ్యలక్ష్మి, శారద తదితరులు పాల్గొన్నారు.

# కరెంట్ షాక్‌తో వ్యక్తి మృతి

నర్సీపట్నం: రోలుగుంట మండలం కుసర్లపూడి గ్రామస్థుడైన గొర్లె రమణబాబు(40) విద్యుత్‌షాక్‌కు గురై మృతి చెందాడు. గ్రామంలోని తాటిపాక గౌరిష్ ఇంటి వద్ద పని చేస్తుండగా ప్రమాదవశాత్తు శ్లాబ్ వైర్లు తగిలి కరెంట్ షాక్‌కు గురయ్యాడు. నర్సీపట్నం తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు.



ఈయనకు భార్య రాజేశ్వరి, ఒక బాబు ఉన్నారు.

# పంచకర్ల సందీప్‌కు డాక్టరేట్



విశాఖపట్నం : గీతం యూనివర్సిటీలో మంగళవారం సాయంత్రం 8వ స్నాతకోత్సవ ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా నగరంలోని పంచకర్ల సందీప్‌కు ప్రొఫెసర్ అషుతోష్ శర్మ (సెక్రటరీ, డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా) చేతుల మీదుగా పిహెచ్‌డి (డాక్టరేట్) తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో గీతం చైర్మన్ ఎంవివిఎస్ మూర్తి పాల్గొన్నారు. పంచకర్ల సందీప్‌కు ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు శుభాకాంక్షలు తెలిపారు.

# ఫిలిప్ ఫెయిత్ మినిస్ట్రీస్ మహోత్సవాలు



రావులపాలెం : స్థానిక ఫిలిప్ ఫెయిత్ మినిస్ట్రీస్ పెంతెకోస్తు సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 18, 19 తేదీలలో గవర్నమెంటు కాలేజి ఆవరణలో యేసుక్రీస్తు సువార్త స్వస్థత మహోత్సవములు నిర్వహించనున్నట్లు రెవ ఎస్. జాషువా బెన్‌హర్ తెలిపారు. ఈ సభలకు ముఖ్య ప్రసంగీకులుగా అనిల్ వరల్డ్ ఇవాంజలిజమ్ మినిస్ట్రీస్ అధినేత ఎమ్ అనిల్‌కుమార్ హాజరవుతారని ఆయన తెలిపారు. మంగళవారం చర్చి ఆవరణలో నాలుగు మండలాల దైవసహాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సభలు మహిమకరంగా జరుగునట్లు వారి సంఘాలలో ప్రత్యేక ప్రార్ధనలు చేయించాలని ఆయన కోరారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా ఎడబ్ల్యుఇఎమ్ ఉత్తరాంధ్ర జిల్లా కోఆర్డినేటర్ రెవ డి.ఎస్.ఎన్.రాజు, రెవ ఇమ్మానియేలు మను, పాస్టర్ ఎమ్ జోసఫ్‌లు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మండలాల సంఘ అధ్యక్షులు, పెంతెకోస్టు సంఘ పెద్దలు పి ప్రసాద్, ఎస్. ఎర్నెస్ట్‌పాల్, ఎమ్. సాల్మన్‌రాజు, పి. రవికుమార్, ఎమ్.డేవిడ్ రాజు, విశ్వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్ఆర్‌పిఎస్ కార్యకర్తలపై దాడికి నిరసన

రావులపాలెం : స్థానిక తహశీల్దారు కార్యాలయం వద్ద మంగళవారం ఎమ్ఆర్‌పిఎస్ నాయకులు దర్నా నిర్వహించారు. ఈ నెల 6న హైదరాబాద్ కలెక్టరేట్‌ను ముట్టడించే కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్ఆర్‌పిఎస్ కార్యకర్తలపై పోలీసులు లాఠీచార్జి జరిపారని, తొక్కిసలాటలో మహిళా ఉపాధ్యక్షురాలు దర్శనాల భరతి మాదిగ మృతి చెందిందని, ఆ దారుణ సంఘటనను వ్యతి రేకిస్తూ మాదిగ యువసేన, విద్యార్థుల సమాఖ్యల ఆధ్వర్యంలో తెలంగాణా ముఖ్యమంత్రి దిష్టిబొమ్మను దగ్ధంచేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా నాయకురాలు లంక కుమారి, కొడమంచిలి చిరంజీవి, అంగర చిన్న, చిర్రా సత్యనారాయణ, యార్లగడ్డ సత్యనారాయణ, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# 'పలుకే బంగారమాయె'కు బ్రహ్మరథం


## – ప్రేక్షక జనరంజకంగా రంగస్థల ప్రయోక్త రావూజీ 80వ జయంతి వేడుక
## – ప్రశంసలందుకున్న లీడర్ పీపుల్ సర్వీస్, రైటర్స్ అకాడెమీ ఛైర్మన్ రమణమూర్తి



విశాఖపట్నం : నాలుగు దశాబ్దాల క్రితంనాటి సాంఘిక నాటకం నీరాజనాలందుకుంది. మాజీ మంత్రి, శాసనమండలి పూర్వపు ప్రతిపక్ష నేత, బహుముఖ ప్రజ్ఞాశాలి దాడి వీరభద్రరావు 1975లో తన 26వ ఏట రచించిన రాజకీయ వ్యంగ్యాస్త్రం 'పలుకే బంగారమాయె' మళ్లీ ప్రేక్షక నాడి పట్టుకుంది. అమ్మ సంస్కృతి సంస్థాన్ ద్వారా తెలుగు నాటకరంగానికి నిరుపమానమైన సేవలందించిన రావూజీ 80వ జయంతి సందర్భాన్ని పురస్కరించుకొని లీడర్ పీపుల్ సర్వీస్, రైటర్స్ అకాడెమీ సంయుక్తంగా కళాభారతి ఆడిటోరియంలో మంగళవారం సాయంత్రం ఏర్పాటు చేసిన ఈ ప్రదర్శన ఆద్యంతం ప్రేక్షకులు తమ సీట్లకు అతుక్కుపోయి ఆస్వాదించారు. దేశం నలుచెరగులా 150 పైచిలుకు ప్రదర్శనలతో అలనాటి రాష్ట్రపతి నీలం సంజీవరెడ్డి ప్రశంసలు పొందిన ఈ నాటకాన్ని సమకాలీన రాజకీయాలకు అనువుగా కొన్ని మార్పులు చేర్పులతో నగరానికి చెందిన జయ కళానికేతన్ బృందం కె. వెంకటేశ్వర రావు దర్శకత్వంలో ప్రదర్శించిన ఈ నాటకం ప్రేక్షకుల్ని అద్భుతంగా ఆకట్టుకుంది. రమారమి రెండు గంటలపాటు ఈ ప్రదర్శన ఆబాలగోపాలాన్నీ కన్నార్పకుండా తిలకించేట్టు మంచి రసపట్టులో సాగింది. ఒక రచయిత రొటీన్‌కు భిన్నంగా తాను సినిమా తీసి సిరులు పండించాలని కలలు కంటూ దేవుడికి దణ్ణం పెట్టుకునే దృశ్యంతో నాటకం ప్రారంభమైంది. తాను తీయబోయే సినిమాలో అలనాటి మేటి రచయితలు సృష్టించిన పాత్రలో ఏది నప్పుతుందో ఆలోచించడానికి ఆయా పాత్రలిష్ట్లు తలంచకుంటూ ఒక్కో పాత్ర వేశిష్ట్యాన్ని వివరించడంతో ప్రదర్శన ప్రేక్షకుల్ని లీనం చేసింది.

ముఖ్య అతిథి విశాఖ మ్యూజిక్ అండ్ డ్యాన్స్ అకాడెమీ వ్యవస్థాపక అధ్యక్షులు సీఎస్ఎన్ రాజు, గౌరవ అతిథులు పైడా కృష్ణప్రసాద్, ఎస్కే మిశ్రో, దాడి రత్నాకర్, సిరి ఫైనాన్స్ అధినేత బసవరాజు, జీఆర్‌కే ప్రసాద్, లోక్ సత్తా రాష్ట్ర అధ్యక్షులు భీశెట్టి బాబ్జీ, బుద్ధ శివాజీ, వీజేఎఫ్ పూర్వపు అధ్యక్షులు ఎస్ఎస్ శివ శంకర్, వీజేఎఫ్ అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబు నటరాజు చిత్రపటానికి పుష్పమాల వేసి అనంతరం రావూజీ చిత్రపటానికి పుష్పనివాళులర్పించి ప్రదర్శన ప్రారంభించారు. నాటక రంగంలో క్రమశిక్షణకు మారుపేరైన రావూజీ ఆశయం నెరవేరేలా ఆడిటోరియం ప్రేక్షకులతో కిటకిటాడటం, సమయానికి ముందే సీట్లలో కూర్చోవడం ఆ మహనీయుడికి అసలు సినలు నివాళీ అన్నారు. వీఎండీఏ కళాభారతి కార్యదర్శి జీఆర్‌కే ప్రసాద్ (రాంబాబు) మాట్లాడుతూ నాటకరంగ ప్రయోక్త రావూజీ స్ఫూర్తితో వీఎండీఏ కళాభారతి ప్రతి నెలా మొదటి శుక్రవారం నాటక ప్రదర్శన సంప్రదాయాన్ని కొనసాగిస్తోందన్నారు. వచ్చే ఏడాది నుంచి రావూజీ జయంతి వేడుకలు కళాభారతి తరపున నిర్వహిస్తామని అభిమానుల హర్షధ్వానాల మధ్య ప్రకటించారు.

# ఉమ్మడి రాష్ట్రాల ఇంకంటాక్స్ ప్రిన్సిపల్ చీఫ్ ఇంకంటాక్స్ కమిషనర్



సింహాచలం : సింహగిరిపై కొలువుతీరి ఉన్న వరహాలక్ష్మీనృసింహ స్వామివారిని తెలుగు ఉమ్మడి రాష్ట్రాల ప్రిన్సిపాల్ ఛీఫ్ ఇంకంటాక్స్ కమిషనర్ శ్యాంప్రకాష్ చౌదరి తదిరతులు దర్శించు కున్నారు. వీరికి ఆలయ మర్యాదల ప్రకారం సహాయ కార్యనిర్వాహణాధికారి ఆర్వివిఎస్ ప్రసాద్ పూలమాల ఇచ్చి ఘనస్వాగతం పలికారు. అర్చక స్వాములు పూర్ణకుంభంతో ఆహ్వానం పలికారు. తొలుత వీరు కప్పస్థంభం ఆలింగనం చేసుకున్నారు. వేదనాదాల నడుమ బేడా ప్రదక్షణ చేసారు. స్వామివారికి గోత్రనామాలతో ప్రత్యేక పూజలు చేయించారు. దర్శన అనంతరం వేదపండితులు ఆశీర్వచనం పలికారు.సహాయ కార్యనిర్వహాణాధికారి వారికీ స్వామివారి శేషవస్త్రంతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు.

# నేడు ఉచిత కంటి వైద్య శిబిరం

మాకవరపాలెం: మండల కేంద్రంలో తారా స్వచ్ఛంధ సేవా సంస్థ ఆధ్వర్యంలో బుధవారం మండల పంచాయతీ కార్యాలయం వద్ద ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ ప్రెసిడెంట్ బి.అప్పారావు తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలో గల ప్రజలకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి విశాఖపట్నం రీజనల్ కంటి ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు, వైద్య పరీక్షలు నిర్వహిస్తారన్నారు. కంటి ఆపరేషన్లు అవసరం అయితే ఆపరేషన్ చేయించి వారిని తిరిగి ఇంటికి పంపించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తామని ఆయన తెలిపారు.

మొదటి పేజీ తరువాయి

# వైకాపా నేత జగనన్నకు జననీరాజనం

ముందుకు కదిలిన వైఎస్ జగన్ వేంపల్లి క్రాస్‌రోడ్‌లో పార్టీ జెండాను ఆవిష్కరించారు.

**ముగ్గులు.. హారతులతో..!**
**ఘన స్వాగతం..**

పాదయాత్ర చేస్తున్న వైఎస్ జగన్‌కు వేంపల్లిలో అడుగడుగునా ఘనస్వాగతం లభించింది. రోడ్లపై ముగ్గులేసి.. హారతులతో మహిళలు స్వాగతం పలికారు. వైఎస్ జగన్ పాదయాత్రలో మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొంటున్నారు. ఓ మహిళ వికలాంగుడైన కుమారుడ్ని జగన్ వద్దకు తీసుకొచ్చి ఆశీర్వదించాలని కోరారు. గతంలో తనకు పెన్షన్ వచ్చేదని, కానీ ఇప్పుడు తొలగించారని మరో వృద్ధురాలు జననేత వద్ద బోరున విలపించారు. వైఎస్ఆర్ హయాంలో రుణాలు, పెన్షన్లు ఇచ్చారని, కానీ చంద్రబాబు అధికారంలోకి రాగానే తమ ఫించన్లను తొలగించారని పలువురు మహిళలు జగన్ వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. మహిళల సమస్యలు తెలుసుకొని.. వారికి అండగా తానుంటానని భరోసా ఇస్తూ.. తాను అధికారంలోకి రాగానే సమస్యలన్నీ పరిష్కరిస్తానని హామీ ఇస్తూ వైఎస్ జగన్ ముందుకు సాగారు.

చంద్రబాబు మమ్మల్ని మోసం చేశారు!

జాబు రావాలంటే బాబు రావాలని చెప్పి తమను మోసం చేశారని యువత, విద్యార్థులు వైఎస్ జగన్ వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. నాలుగేళ్లలో చంద్రబాబు సర్కారు ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదని, నిరుద్యోగులకు ఇస్తానన్న భృతిని గాలికొదిలేశారని యువత ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జగన్ అధికారంలోకి వస్తేనే.. తమకు మేలు జరుగుతుందని వైఎస్ జగన్ పాదయాత్ర దారి పొడవునా యువత గొంతెత్తుతున్నారు.

రైతులు, మైనారిటీలతో వైఎస్ జగన్ భేటీ

పాదయాత్రలో భాగంగా వేంపల్లిలో రైతులు, మైనారిటీలతో వైఎస్ జగన్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రైతులు తమ సమస్యలను వైఎస్ జగన్‌కు వివరించారు. రైతు రుణాలు మాఫీ చేస్తామన్న చంద్రబాబు మాట తప్పారని, ఎవరికీ సమగ్రంగా రుణమాఫీ కాలేదని రైతులు తెలిపారు. పంటలకు మద్దతు ధర లభించడం లేదని, గిట్టుబాటు ధర రాక అప్పుల్లో కూరుకుపోయామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

# పోలవరంపై అభ్యంతరాలుంటే తెలపండి

తెలంగాణ పిటిషన్‌పై అభ్యంతరం వ్యక్తం చేసిన ఆంధ్రప్రదేశ్.. విభజన చట్టంలోని సెక్షన్ 90 ప్రకారం ఆ రాష్ట్రానికి పోలవరం ప్రాజెక్టుతో సంబంధం లేదని వాదించింది. ఏపీ అభ్యంతరాలను నమోదు చేసిన జస్టిస్ మదన్ బి.లోకూర్, జస్టిస్ దీపక్ మిశ్రా.. కేసు విచారణ సందర్భంలో అభ్యంతరాలను కోర్టుకు తెలిపే స్వేచ్ఛ ఇచ్చినట్లు పేర్కొన్నారు. అనంతరం తెలంగాణ, ఛత్తీస్‌గఢ్ ఇంప్లీడ్ పిటిషన్లను స్వీకరించారు.

కేంద్రానికి జరిమానా..

ఈ కేసులో ఇప్పటివరకు కౌంటర్ దాఖలు చేయకపోవడంతో కేంద్ర ప్రభుత్వంపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇందుకుగాను రూ.25వేల జరిమానా విధించింది. జరిమానా ఉపసంహరించాలని కేంద్రం చేసిన విజ్ఞప్తిని సర్వోన్నత న్యాయస్థానం తోసిపుచ్చింది. దీనిపై రెండు వారాల్లోగా సమాధానం చెప్పాలని ఆదేశిస్తూ విచారణను వాయిదా వేసింది.

# జగన్ చరిత్ర జగతికంతా తెలుసు

వాయిదాలకు హాజరైన చరిత్ర గతంలో ఎవరికీ లేదన్నారు. వైఎస్ పాలనలో 7లక్షల ఎకరాల్లో సాగు విస్తీర్ణం ఎందుకు తగ్గిందో జగన్ సమాధానం చెప్పాలని యనమల డిమాండ్ చేశారు. రాష్ట్ర అప్పుల గురించి మాట్లాడే ముందు వైఎస్ పాలనలో పెరిగిన రెట్టింపు అప్పుల గురించి సమాధానం చెప్పాలన్నారు. ఆర్థిక నేరస్థుడిగా ముద్ర పడిన జగన్ నోటి వెంట ప్రత్యేక హోదా మాట రావడం ఎబ్బెట్టుగా ఉందన్నారు. రాష్ట్ర విడిపోయాక తెదేపా ప్రభుత్వం వరుసగా మూడేళ్లు రెండంకెల వృద్ధి ఎలా సాధించిందో జగన్ పాదయాత్రలో చెప్పాలని సూచించారు.

# ఆర్థిక వ్యవస్థకు, ప్రజాస్వామ్యానికి ఇది బ్లాక్ డే

ప్రాంతాల్లో పరిశ్రమలు దెబ్బతిన్నాయని, ఆ రెండు నిర్ణయాలు చిన్న వ్యాపారుల నడ్డి విరిచాయన్నారు. ముంబై నుంచి అహ్మదాబాద్ మధ్య బుల్లెట్ రైల్ ప్రాజెక్టును నిర్మిస్తున్న మోదీ ప్రభుత్వంపై మన్మోహన్ విమర్శలు చేశారు. ఆ ప్రాజెక్టు ఓ వ్యర్థ ప్రయత్నమన్నారు. బుల్లెట్ రైళ్లను ప్రశ్నించినంత మాత్రాన అతను దేశ వ్యతిరేకి అవుతాడా, జీఎస్టీని, నోట్ల రద్దును ప్రశ్నిస్తే వాళ్లు పన్ను ఎగవేతదారులు అవుతారా అని మన్మోహన్ అన్నారు. ప్రధాని మోదీ నోట్ల రద్దు నిర్ణయాన్ని ప్రకటించి రేపటికి ఏడాది అవుతుంది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా బ్లాక్ డే నిర్వహించనున్నది.

# స్కల్ప్చర్ పార్క్‌ను అందంగా తీర్చి దిద్దండి

చేసారు. బీచ్‌రోడ్డులోని స్కల్ప్చర్ పార్క్ ప్రాంతాన్ని ఆకర్షణీయంగా రూపొందించాలని పేర్కొన్నారు. పూర్ణామార్కెట్ జంక్షన్‌ను సందర్శించి ఇసుకకొండకు రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు రూపొందించాలని ఆదేశించారు. అనంతరం సుబ్బలక్ష్మి కళ్యాణమండపం వద్ద సమస్యను పరిశీలించారు. తొలుత ఫుట్‌పాత్‌లు, రహదారుల సక్రమ నిర్వహణపై ఆదేశించారు. అదే విధంగా పారిశుధ్యం, సుందరీకరణ పనులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. పర్యటనలో జోన్-3 కమిషనర్ వి.చక్రధరరావు, ఎస్ఈ వినయ్‌కుమార్, ఇఇ గణేష్‌కుమార్, ఏసీపీ సత్యనారాయణ, శానిటరీ ఇన్‌స్పెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

# మురికివాడల అభివృద్ధికి సిఎస్ఆర్ నిధులు మంజూరు చేయండి

మాట్లాడుతూ ఈ-వేస్ట్ మేనేజ్‌మెంట్ నిర్వహణకు అనుసరిస్తున్న పద్ధతులను ప్రశంసిస్తూ మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు సరికొత్త పరిజ్ఞానాన్ని వినియోగించాలని సూచించారు. కాలుష్య నివారణకు మరింత కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. గ్రీన్ విశాఖ కార్యక్రమంలో భాగంగా హెచ్‌పిసిఎల్ ద్వారా ఇప్పటి వరకు ఆరున్నర లక్షల మొక్కలు నాటడం జరిగిందన్నారు. హెచ్‌పిసిఎల్ విస్తరణ నేపథ్యంలో కార్మికులు, రిఫైనరీ భద్రతకు అంతర్జాతీయ ప్రమాణాలు పాటించాలన్నారు.

హిందూస్థాన్ షిప్‌యార్డ్ పూర్వ వైభవానికి కృషి చేస్తా: టీఎస్సార్

ప్రతిష్టాత్మకమైన హిందూస్తాన్ షిప్‌యార్డ్ పూర్వ వైభవానికి తన పూర్తి స్థాయిలో కృషిచేస్తానని టి. సుబ్బరామిరెడ్డి అన్నారు మంగళవారం రాజ్యసభ సబార్డినేట్ లెజిస్లేషన్ కమిటీ హెచ్ఎస్ఎల్‌లో ఈ-వేస్ట్ మేనేజ్‌మెంట్ అమలుపట్ల సంతృప్తి వ్యక్తంచేశారు. హెచ్ఎస్ఎల్ మరింత ప్రగతి సాధించేందుకు పూర్తి సామర్థ్యం పెంచేందుకు వీలుగా రక్షణ మంత్రిత్వ శాఖతో మాట్లాడి కృషి చేస్తానన్నారు. కార్మికులు, సంస్థ ప్రయోజనాల దృష్ట్యా తగిన వర్క్ ఆర్డర్‌లు హెచ్ఎస్ఎల్ దక్కేలా తన వంతు కృషి చేస్తానన్నారు.

# శాస్త్ర పరిశోధనల బలోపేతానికి 'వజ్ర' పథకం

పథకాన్ని ప్రవేశ పెడుతున్నట్లు భారత శాస్త్ర సాంకేతిక విభాగం (డిఎస్‌టి) కార్యదర్శి ప్రొఫెసర్ అశుతోష్ శర్మ వెల్లడించారు. విశాఖలోని గీతం విశ్వవిద్యాలయం ప్రాంగణంలో మంగళవారంజరిగిన 8వ స్నాతకోత్సవానికి ఆయన ముఖ్యఅతిధిగా హాజరై పట్టభద్రులను ఉద్దేశించి ప్రసంగించారు. దేశంలో పరిశోధనా, అభివృద్ధి కార్యక్రమాలను ప్రోత్సహిస్తూనే మేక్ ఇన్ ఇండియా, డిజిటల్ ఇండియా వంటి ప్రభుత్వ ప్రాధాన్యతా అంశాలపైనా తాము దృష్టి సారించామని ఆయన పేర్కొన్నారు.

చంద్రయాన్, మంగళయాన్ వంటి ప్రతిష్మాత్మక ప్రాజెక్టులతో పాటు వ్యవసాయ రంగంలో నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రభుత్వం ప్రాధాన్యతా అంశంగా పరిగణిస్తోందన్నారు. ప్రైవేటు రంగంలో మారుతి సుజుకి, టాటా, మహీంద్రా వంటి కంపెనీలు దేశంలో పర్యావరణ హితంగా ఉండే బ్యాటరీ కార్ల తయారీపై సాధ్యాసాధ్యాలను పరిశీలించడం ఆహ్వానించతగ్గ పరిణామమన్నారు.

ప్రస్తుత ఏడాదిలో భారతదేశ వృద్ధి రేటు స్థూల జాతియోత్పత్తి చైనాను అధిగమించి ప్రపంచంలోనే వేగవంతమైన, బలమైన ఆర్థిక ప్రగతిని నమోదు చేసిందన్నారు.

ఇదే గమనం కొనసాగితే దేశ గ్రామీణ రంగం బలోపేతం కాగలదన్నారు. యువతరం ప్రభుత్వ స్టార్టప్ విధానాలను ఉపయోగించుకుని ఉపాధిని కల్పించే దిశగా పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని సూచించారు. గీతం విశ్వవిద్యాలయం నుంచి పలువురు విద్యార్థులు స్టార్టప్‌లను ఏర్పాటు చేయడాన్ని అభినందించారు. స్నాతకోత్సవంలో భాగంగా ప్రొఫెసర్ అశుతోష్ శర్మకు గీతం విశ్వవిద్యాలయం ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.రామకృష్ణారావు డాక్టర్ ఆఫ్ సైన్స్ పేరిట గౌరవ డాక్టరేట్‌ను అందజేశారు.

స్నాతకోత్సవంలో ప్రముఖ కేన్సర్ వ్యాధి పరిశోధకుడు, టాటా మెమోరియల్ ఆసుపత్రి డైరక్టర్ డాక్టర్ రాజేంద్ర అచ్యుత్ బద్వే కు డాక్టర్ ఆఫ్ సైన్స్ గౌరవ డాక్టరేట్‌ను, ప్రముఖ తెలుగు చలన చిత్ర నటుడు, కథా రచయిత, నాటక రచయిత గొల్లపూడి మారుతీరావు కు డాక్టర్ ఆఫ్ లెటర్స్ (డిలిట్) ను ఛాన్సలర్ అందజేశారు. అలాగే పలువురు గీతం విశ్వవిద్యాలయం అధ్యాపకులకు ఉత్తమ పరిశోధన అవార్డులను, వివిధ కోర్సులలో ప్రతిభ కనబరిచిన వారికి బంగారు పతకాలను అందించారు. గీతం విశ్వవిద్యాలయం వార్షిక ప్రగతిపై వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎమ్.ఎస్.ప్రసాదరావు నివేదిక సమర్పించారు.

కార్యక్రమంలో గీతం అధ్యక్షులు డాక్టర్ ఎమ్‌వివిఎస్ మూర్తి, ప్రొ వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎమ్.పోతరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి నాటికి ప్రతి ఇంట్లో మరుగుదొడ్డి ఉపయోగించాలి

## జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్

**- డివిజన్‌లోని పది మండలాల అధికారులతో ప్రగతిపై సమీక్ష**
**- ఉత్సాహంగా పని చేసిన వారికి ప్రశంసా పత్రాలు, నగదు బహుమతి**
**- లక్ష్యాలు సాధించని అధికారులపై కఠిన చర్యలు**
**- సహకరించని సర్పంచ్‌ల చెక్‌పవర్ రద్దు**
**- మండల స్థాయిలో అధికారులు సమన్వయంతో ముందుకు వెళ్లాలి**




సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రవీణ్‌కుమార్

నర్సీపట్నం : ఫిబ్రవరి 15 నాటికి డివిజన్‌లో ఉన్న ప్రతీ ఇంటికి తప్పని సరిగా మరుగుదొడ్లు ఉపయోగించే విధంగా లక్ష్యాలను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ అధికారులను ఆదేశించారు. మంగళ వారం నర్సీపట్నంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్వచ్ఛభారత్ మిషన్‌లో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలపై ఆయన డివిజన్‌లోని పది మండలాల అధికారులతో క్షుణ్ణంగా సమీక్షించారు. ఏ విధమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించారు. ఏ విధంగా అమలు చేస్తున్నారనే విషయాలను ప్రతి మండల బృందాన్ని అడిగి తెలుసుకుని, సూచనలు చేశారు. ఆంధ్రప్రదేశ్‌ను బహిరంగ విసర్జన లేని ర్యాష్ట్రంగా రూపొందించేందుకు ముఖ్యమంత్రి పిలుపు మేరకు జిల్లాలో ప్రతి ఇంటికి వ్యక్తిగత మరుగుదొడ్డి నిర్మింపజేస్తున్నట్లు పేర్కొన్నారు.

మండలాల వారీగా సమీక్షిస్తూ ఎన్ని ఇళ్లకు మరుగుదొడ్ల నిర్మాణం చేయాలి, ఎన్ని ప్రారంభించారు. ఎన్ని పూర్తయ్యాయి అన్న విషయాలను, వెనుకబడి గ్రామాల పరిస్థితిని పరిశీలించారు. ఎందువల్ల ఆలస్యం జరుగుతుంది, లోపం ఎక్కడుంది, అధిగమించేందుకు ఏయే చర్యలు చేపట్టారు. భవిష్యత్ ప్రణాళిక ఏ విధంగా చేస్తున్నారని తహసీల్దారు, ఎంపిడిఒ, ఆర్‌డబ్ల్యూఎస్, ఇంజనీరు, వెలుగు, ఏపిఎం, ఈవోపిఆర్‌డిలను ప్రశ్నించారు. మండల ప్రత్యేకాధికారి ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారని అడిగి తెలుసుకున్నారు.

ఈ కార్యక్రమంలో డ్వామా పిడి కళ్యాణచక్రవర్తి, జిల్లా పరిషత్ సిఇఒ జయప్రకాష్, ఆర్డీవో సూర్యారావు, జిల్లా పంచాయతీ అధికారి కృష్ణకుమారి, డివిజనల్ పంచాయతీ అధికారి శిరీషారాణి, మండలాల ప్రత్యేకాధికారులు, తహసీల్దార్లు, ఎంపిడిఒలు, ఎంఇఒలు, ఇంజనీరింగ్, వెలుగు, ఐసిడిఎస్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పెద్దనోట్ల రద్దు, జిఎస్‌టి దేశానికి, ప్రజలకు చేటు




అచ్యుతాపురం: పెద్ద నోట్ల రద్దు, జిఎస్‌టి దేశానికి ప్రజలకు చేటు అని సీపీయం జిల్లా కమిటీ సభ్యుడు కర్రి అప్పారావు అన్నారు. మంగళవారం సీపీయం ఆలిండియా పార్టీ పిలుపు మేరకు సీపీయం మండలి కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసనలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఏడాది క్రితం ప్రధాని మోడీ పెద్దనోట్లు రద్దు చేసి, నల్లధనం బైటుకు తీసి వెలికితీసిన డబ్బును ప్రతి పేదవాడికి అకౌంట్స్‌లో వేస్తామని ఇచ్చిన హామీ నేటికి అమలుకాలేదన్నారు. సీపీయం డివిజన్ కన్వీనర్ రొంగలి రాము మాట్లాడుతూ నోట్లు రద్దుతో జిఎస్‌టి పేరుతో ప్రజలపైన ధరలు పెంచి మరింత దోపిడి చేస్తున్నారన్నారు. నోట్లు రద్దు అయ్యి నేటికి సంవత్సరం కారణంగా నవంబర్ 8న 'నిరసన దినం' పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీయం నాయకులు కె.సోమునాయుడు, చీడిపల్లి అప్పారావు, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# గాజువాక వుడాకాలనీలో కళాప్రాంగణ నిర్మాణ పనులకు శంకుస్థాపన

**అభివృద్ధి సంక్షేమమే తెదేపా ప్రధాన ధ్యేయం**
**- మంత్రి గంటా**




గాజువాక : వుడా కాలనీ జంక్షన్‌లో సుమారు 2.25 కోట్ల రుపాయల ప్రభుత్వ నిధులతో కళా ప్రాంగణ నిర్మాణానికి రాష్ట్ర మానవ వనరుల శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు మంగళవారం శంకుస్థాపన చేసారు. అట్టహాసంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గంటా పాల్గొని మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా తెదేపా ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. మూడు దశాబ్దాలుగా పరిష్కారం కాని ఎన్నో సమస్యలను గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు నాయకత్వంలో పరిష్కారం అయినట్లు పేర్కొన్నారు. గాజువాక ప్రజలు, కళాకారులు ఏదురుచూస్తున్న కళాప్రాంగణానికి సుమారు రూ.2.25కోట్లతో నిర్మాణపనులకు శంకుస్థాపన చేయడం ఆనందంగా ఉందని అన్నారు. మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించే విధంగా ముందుకు పోతున్నట్లు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎపి అభివృద్ధికి అహర్నిషలు కష్టబడుతున్నారని అన్నారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలలో ప్రజలు భాగ స్వామ్యులు కావాలని అన్నారు. గౌరవ అతిథిగా వుడా ఉపాధ్యక్షులు పి. బసంత్‌కుమార్ పాల్గొని మాట్లాడుతూ ఆదర్శ గ్రౌండ్ అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సహకారంతో, మంత్రి గంటా శ్రీనివాసరావు చొరవతో నియోజకవర్గంలో అనేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు గంధం శ్రీనివాసరావు, ప్రసాదుల శ్రీనివాసరావు, పల్లాశ్రీనివాస్, ఈటిశ్రీను, సి.పి.యం నాయకులు జి.సుబ్బారావు, కాగ్రెస్ నాయకులు గుడివాడఅమ్మన్న బి.జె.పి ఇంచార్జ్ గొర్లె శంకర్, వియ్యపు కొండబాబు, గోమాడ వాసు, వినాయకనగర్, సమతానగర్ అసోషియోషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


## రోడ్డు విస్తరణ బాధితులకు

# డిసెంబరులోగా నష్టపరిహారం అందిస్తాం

**- శరవేగంగా అనకాపల్లి టూ ఆనందపురం రోడ్డు విస్తరణ భూసేకరణ పక్రియ**
**- భూసేకరణ డిప్యూటి కలెక్టరు అల్లూరు సుబ్బారాజు వెల్లడి**



డిప్యూటి కలెక్టరు అల్లూరు సుబ్బారాజు



పెందుర్తి మండల తహాశీల్దారు కార్యాలయంలో రైతులు నుంచి తమ భూములు వివరాలు తెలిపే హక్కు పత్రాలు పరిశీలిస్తున్న రెవెన్యూ సిబ్బంది

పెందుర్తి : అనకాపల్లి నుంచి ఆనందపురం వేళ్లే జాతీయ రహదారికి కావలసిన భూమిని రైతులు నుంచి తీసు కోవడానికి భూసేకరణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని విశాఖపట్నం భూసేకరణ డిప్యూటి కలెక్టరు అల్లురు సుబ్బారాజు తేలియజేసారు. ఈ భూసేకరణలో భాగంగా రోడ్డు విస్తరణలో భూములు కోల్పోతున్నా రైతుల భూములు పత్రాలు తనిఖీ చేసే పక్రియ పెందుర్తి మండల తహాశీల్దారు కార్యాలయం మంగళవారం నుంచి ప్రారంభమయింది. పెందుర్తి మండలంలో ఉన్నా వివిధ గ్రామస్తులు ఈ కార్యాలయానికి చేరుకోని తమ భూములకు సంబందించి హాక్కు పత్రాలు పరిశీలించు కుంటున్నారు. ఈ కార్యాక్రమంలో ఏలా జరుగుతుందో పరిశీలించడానికి డిప్యూటి కలెక్టరు సుబ్బారాజు మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనకాపల్లి టూ ఆనందపురం

రోడ్డు, అలాగే సబ్బవరం టూ షీలనగర్ పోర్టు రోడ్డు వరకు రోడ్డు విస్తరణ చేపట్టడానికి ప్రభుత్వ భూసేకరించాలని తమకు ఆదేశాలు రావడం జరిగిందన్నారు. దీనిలో ఈ రోడ్డు విస్తరణాకు సూమారు 435 హెక్టర్లు భూమి అవసరమైనది గుర్తించమన్నారు. ఈ భూమిలో ఇప్పటికే రహదారి 130 హెక్టర్లులో ఉందన్నారు. మిగిలిన 305 హెక్టర్లు భూమిని రైతులు నుంచి సేకరించడం జరుగుతుందన్నారు. సూమారు 4500 మంది రైతులు నుంచి భూములు సేకరించడం జరుగుతుందన్నారు. ఈ రైతులకు వారి భూమి హాక్కు ఏమి ఉందో తేలుసుకునేందుకు ఈ రోజు నుంచి రైతులు భూమి హాక్కు పత్రాలు పరిశీలించడానికే ఈ కార్యాక్రమం ఏర్పాటు చేసామన్నారు. ఇప్పటికే గ్రామా సభలు ఏర్పాటు చేసి రైతులుతమ భూములు ఇవ్వడానికి అంగీకరించరన్నారు. మిగిలిన పక్రియ భూమి పత్రాలు పరిశీలించడం,మూడవ పక్రియ రైతులకు డిసెంబరు లోగా నష్టపరిహారం ఇప్పించడం జరుగుతుందన్నారు. దినికి రైతులు అందరు సహాకరించాలని సుబ్బారాజు రైతులను కోరారు.

# రాష్ట్రస్థాయి టార్గెట్‌బాల్ విజేత విశాఖ

## ద్వితీయ స్థానంలో కర్నూలు, తృతీయ స్థానంలో శ్రీకాకుళం



విశాఖపట్నం: రాష్ట్రస్థాయి అండర్-19 టార్గెట్ బాల్ మంగళవారంతో ముగిసాయి. స్థానిక డిఎల్‌బి గ్రౌండ్‌లో గత నాలుగురోజులుగా జరుగుతున్న ఈ పోటీల్లో విశాఖ విజేతగా నిలిచింది. ఈ పోటీలలో బాలురు, బాలికలు కలిసి మొత్తం 16 జట్లు పాల్గొన్నాయి. ఇందులో బాలురులో విశాఖ జట్టు విన్నర్స్‌గా నిలవగా, ద్వితీయ స్థానాన్ని కర్నూలు దక్కించుకుంది. తృతీయ స్థానాన్ని శ్రీకాకుళం కైవసం చేసుకుంది. బాలికల విభాగంలో విశాఖ విన్నర్స్ కాగా, ద్వితీయ స్థానం శ్రీకాకుళం, తృతయ స్థానం తూర్పుగోదావరి జిల్లా దక్కించుకుంది. ఈ పోటీలు స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ సెక్రటరీ రాంబాబు పర్యవేక్షణలో జరిగాయి. ముగింపు వేడుకల్లో టార్గెట్‌బాల్ రాష్ట్ర అధ్యక్షులు వైజాగ్ జర్నలిస్టుల ఫోరం అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబు, ఎపీ చీఫ్ సెలక్టర్, రాష్ట్ర కార్యదర్శి సురేష్‌కుమార్ తదితరులు పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ నెల 14 నుంచి 20 వరకు వరంగల్‌లో జాతీయ స్థాయి పోటీలు జరగనున్నాయి.

# డీసీఐ ప్రైవేటీకరణ తగదు

## ప్రధానికి టిఎస్సార్ లేఖ

విశాఖపట్నం: విశాఖలోని డ్రెడ్జింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (డీసీఐ)ను ప్రైవేట్‌పరం చేయాలనే ఆలోచనను విరమించుకోవాలని రాజ్యసభ సభ్యులు, రాజ్యసభ సబార్డినేట్ లెజిస్లేషన్ కమిటీ ఛైర్మన్ డా.టి.సుబ్బరామిరెడ్డి ప్రధాన నరేంద్రమోదీకి లేఖ రాశారు. రెండు దశాబ్ధాలుగా ప్రభుత్వ రంగ సంస్థగా విజయవంతంగా నడుస్తున్న డీసీఐను ప్రైవేట్‌పరం చేస్తే స్థానిక ప్రజల్లోనూ, ముఖ్యంగా కార్మిక వర్గంలో గందరగోళం తలెత్తే అవకాశం వుందని లేఖలో టిఎస్సార్ పేర్కొన్నారు. ప్రస్తుతం పనిచేస్తున్న కార్మికులు తమ ఉద్యోగాలు పోతాయనే ఆందోళనతో ఉన్నారన్నారు. మూడు దశాబ్ధాలుగా విశాఖపట్నం నగరంతో ఉన్న అనుబంధం దృష్ట్యా డీసీఐ వృద్ధి చెందిన తీరును వ్యక్తిగతంగా గమనించానని, ఈ సంస్థ ద్వారా స్థానికులు, పొరుగు ప్రాంతాల వారు ఉపాధి పొందుతున్నారని తెలిపారు. లాభాలు ఆర్జించే సంస్థను ప్రైవేట్‌కు అప్పగించడం సరికాదని తాను ధృడంగా అభిప్రాయపడుతున్నట్లు టిఎస్సార్ లేఖలో పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో డీసీఐ లాంటి ప్రభుత్వ రంగ సంస్థలకు ఇచ్చే అన్ని ప్రోత్సాహకాలను పరిశీలించి ఈ సంస్థ ప్రైవేటు పరం కాకుండా చూడాలని లేఖలో టిఎస్సార్ కోరారు.

# మేమే ట్రాఫిక్‌ని కంట్రోల్ చేస్తాం




గోపాలపట్నం: మేమే ట్రాఫిక్ ని కంట్రోల్ చేస్తామంటు రోడ్డుపై గేదెలు హల్చల్ చేస్తున్నాయి 66వవార్డు కొత్తపాలెం నుండి నరవపోయే రహదారిపై పసువులు అడ్డదిడ్డంగా పరుగులు తీస్తు వాహనచోదకులను బెంబేలెత్తిస్తున్నాయి దీంతొ సడేన్ బ్రేకు వేయడంతొ వాహనచోదకులు ప్రమాదాల బారీన పడుతున్నారు ఈపైటైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని వాహన చోదకులు కోరుచున్నారు.

# మొర వినే నాధుడే లేడే



గోపాలపట్నం: గోపాళపట్నము నుండి కోత్తపాలేం అండర్పాత్వే మీదుగా నరవ పోయే రహదారి నుండి పోవాలంటె ప్రాణాలు అర చేతిలో పెట్టుకుని పోవలిసందె కారణం ఈ రహదారి గుండా పోయే వాహనాలు అతివేగంగా దూసుకు పోవడమే ఆటోలు ద్విచక్రవాహనాలు అలాగే బారివాహనాలు కూడా ఈమార్గంలో ఇసుక పిక్క వ్యాపారం చేసెవారుండటంతో నిబందనలకు విరుద్దంగా ఈమార్గంలో ప్రయాణిస్తున్నాయి అలాగే కోత్తపాలెం అండర్పాత్వే నుండి మసీదు మద్యలో ఒక వైన్ షాపు మరో బార్అండ్ రెస్టారెంట్ ఉండటంతో సాయంత్రానికి రహదారిపై రద్దీ పెరిగిపోయి పిల్లలు మహిళలు రహదారిపై నడవాలంటె భయ పడుతున్నారు మద్యం సేవించి విపరీతమైన వేగంతో వాహనాలు నడపడంతొ ప్రమాదాలు జరుగుతున్నాయి ఇకనైనా అదికారులు చొరవ తీసుకుని వాహనాల వేగానికి కళ్ళెం వేయాలని స్తానిక మహిళలు, వృద్ధులు కోరుతున్నారు

## డ్రంకన్ డ్రైవ్ కేసులో ముగ్గురికి జైలు

యలమంచిలి రూరల్ : మద్యం తాగి ద్విచక్ర వాహనం నడిపిన ముగ్గురికి యలమంచిలి కోర్టు రెండు రోజుల జైలు శిక్షతో పాటు, రూ1000 చొప్పున జరిమానా విధించినట్లు యలమంచిలి రూరల్ ఎస్సై చక్రధర్ తెలిపారు. పట్టణంలోని మెయిన్ రోడ్డుపై వాహన తనిఖీల్లో మద్యం సేవించిన ముగ్గురిపై కేసు నమోదైందన్నారు.


# ఇల్లు కాలిన బాధితులకు తెలుగుదేశం నాయకులు ఆర్ధిక సాయం



భీమినిపట్నం : మండలం జవ అగ్రహారంలో ఇల్లు కోల్పోయిన బాధితులకు బియ్యం, ఆయిల్, బట్టలు అందజేస్తున్న భీమిలి మండలాధ్యక్షులురాలు యరబాల క్రిష్ణవేణి, డి.ఎన్.రాజు., గజ్జి.రాజు, మాజీ వైస్ ప్రెసిడెంట్ పాసి నరసింగారావు, యరబాల అనిల్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంజనీర్ ఇన్ చీఫ్ లెఫ్టినెంట్ జనరల్ సురేష్‌శర్మ

# తూర్పు నౌకాదళం సందర్శన



విశాఖపట్నం: ఇంజనీర్ ఇన్ చీఫ్ ఎవిఎస్ఎం లెఫ్టినెంట్ జనరల్ సురేష్ శర్మ, సిమ్మీ శర్మ నాలుగురోజుల తూర్పు నౌకాదళ సందర్శనకై విశాఖ చేరుకున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఆమె ఎంఇఎస్, చీఫ్ ఇంజనీర్ (నేవీ) మరియు విశాఖపట్నం డైరక్టర్ జనరల్ నేవల్ ప్రాజెక్టు (డిజిఎన్‌పి)లను కలిసి వివిధ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్టులకు గూర్చి చర్చించారు. తదుపరి ఆమె గీతం విశ్వవిద్యాలయంలో విపత్తుల నిర్వహణపై జరిగిన 3వ ప్రపంచస్థాయి సమావేశంలో పాల్గొన్నారు. ఆ పై తూర్పు నౌకాదళ ఫ్లాగ్ ఆఫీసర్ కమాండింగ్ ఇన్ ఛీఫ్ లెఫ్ట్ అడ్మిరల్ కరంబీర్ సింగ్ ఎవిఎస్ఎమ్‌లను కలిసి తూర్పు నౌకాదళ పనితనం గూర్చి అడిగి తెలుసుకున్నారు. దేశవ్యాప్తంగా భారతీయ దక్షిణ దేశాలు మరియు భారతీయ తీరం రక్షణ సంబంధిత మౌలిక వసతులు, ఇతర ప్రాజెక్టుల రూపకల్పన మరియు నిర్వాహకులకు సంబంధించిన భవిష్యత్‌లను ఇంజనీర్ ఇన్ ఛీఫ్ చూసుకుంటారు.

## శివ, కేశవ భక్తులు ఒకచోట చేరి

# ఐకమత్యంతో ఆనందంగా గడిపే మాసం కార్తీకమాసం



సింహాచలం : సింహగిరిపై కార్తీకమాసం సంధర్బంగా తదీయరాదన(సహపంక్తి భోజనం) కార్యక్రమం జరిగింది. ముందుగా సింహాద్రినాధునికి ప్రత్యేక పూజలు జరిపి తదీయరాదన కార్యక్రమం మొదలు పెట్టారు. కార్యక్రమం అనంతరం కార్యనిర్వహణాధికారి కోడూరి అచ్చుత రామచంద్రమోహన్ మాట్లాడుతూ దేవతలకూ, మహర్షులకూ ప్రతిరూపాలు. ప్రశాంతతకు, పవిత్రతకు ఆలవాలమైన తపోభూమి. నిర్భయంగా విహరించడానికి అనువైన ప్రదేశము. అట్టి వనాలను యేడాదికి ఒక్కసారైనా., ప్రత్యేకించి కార్తీకమాసంలో దర్శించండి అని మన పూర్వులు నియమం పెట్టారు. అందుకు ఆధ్యాత్మిక, ఆరోగ్య, ఆనందకరమైన కారణాలు ఎన్నో ఉన్నాయి. ఆధ్యాత్మిక పరంగా.,శివ,కేశవులకు ప్రీతికరమైనది ఈ కార్తీకమాసం అన్నారు. దానికో పద్ధతి, నియమం ఉందని వైష్ణవస్వాములు తెలిపారు. కాలకృత్యాలు, స్నానాలు పూర్తి చేసుకున్న తర్వాత..అందరు బంధు, మిత్రులు, పరిచయస్తులు, ఇరుగు, పొరుగు కలిసి, జాతి, మత, కుల వివక్షత లేకుండా జరిగే గొప్ప కార్యక్రమం తడియారాధన అని వైష్ణవ స్వాములు తెలిపారు. అందుచేత శివ, కేశవ భక్తులు ఒకచోట చేరి, ఐకమత్యంతో ఆనందంగా గడపడానికి అవకాశం కల్పించే మాసం కార్తీకమాసం. సాముహికంగా కలసి చేసిన శాకాహర వంట పూర్తి అయిన తర్వాత., ఆ వండిన పదార్థాలను పూజాస్థలానికి చేర్చి అంటే స్వామివారికి రాజభోగం సమర్పించి అందరూ కలిసి దేవతారాధన చేసి, నివేదన సమర్పించి, ఆ ప్రసాదాన్ని అందరూ కొసరి కొసరి వడ్డించుకుంటూ తింటూంటే అబ్బ...సామూహిక సహజీవనంలో ఇంత రుచి ఉందా! అని అనిపించక మానదు.

# విజయభాను సంపాదకీయం

## మహిళల వెనుకబాటు

మహిళల సమానత్వానికి సంబంధించి గణనలోకి తీసుకున్న అన్నిరంగాలను ప్రాతిపదికగా చూస్తే భారత్ 108 స్థానంలో ఉన్నది. మహిళల రాజకీయ సాధికారితతో పోలిస్తే, ఆరోగ్యం, విద్య, ఆర్థిక భాగస్వామ్యంలో బాగా వెనుకబడి ఉన్నది. చాలా వరకు మహిళలు పెద్దగా గిట్టుబాటు లేని పనుల్లో చేరుతున్నారు. శిశు సంరక్షణ వంటి కొన్ని రంగాలలో ఆదాయమే ఉండదు. చైనా వందవ స్థానంలో ఉందీ అంటే అక్కడి సామాజిక పరిస్థితిలో పెద్దగా పరివర్తన చోటు చేసుకోలేదని అర్థమవుతున్నది. మహిళల ఆరోగ్యం విషయంలోనైతే 144వ స్థానంలో ఉన్నది. భారత్, చైనా ఆర్థిక రంగంలో దూసుకుపోతున్నాయనే మాట ఈ మధ్య పదేపదే వినబడుతున్నది. సమాజంలో సగభాగమైన మహిళలకు పురుషులతో సమానంగా అవకాశాలు లభించాల్సిం ది పోయి మరింత తగ్గిపోవడం విచారకరమైన పరిణామం. అంతర్జాతీయ స్థాయిలో వివిధ దేశాలలోని వివిధ రంగాల్లో స్త్రీలకు పురుషులకు కొన్నేండ్లుగా అంతరం తగ్గుతూ ఉన్నది. కానీ ఈ ఏడాది మాత్రం స్త్రీ పురుష సమానత్వంలో వివిధ దేశాలు కొంత వెనకడుగు వేసినట్టు ప్రపం చ ఆర్థిక వేదిక (వరల్డ్ ఎకనమిక్ ఫోరం- డబ్ల్యుఈఎఫ్) సాగించిన తాజా అధ్యయనంలో వెల్లడైంది. డబ్ల్యుఈఎఫ్ గురువారం వెల్లడించిన నివేదిక ప్రకారం- మహిళల పురోగతి హఠాత్తుగా నిలిచిపోవడమే కాకుండా తిరోగమించింది. ప్రపంచ ఆర్థిక వేదిక అంతర్జాతీయ స్త్రీ పురుష అంతర సూచికను 2006 నుంచి ఏటా ప్రచురిస్తున్నది. ఈ అధ్యయన నివేదికలను వెలువరించడం మొదలైన నాటినుంచి దశాబ్దకాలంగా స్త్రీ పురుష అంతరం తగ్గుతూ వస్తున్నది. కానీ ఈ 2017లోనే మళ్ళా అంతరం పెరిగిపోయింది. విద్య, ఆరోగ్యం, ఆర్థిక అవకాశం, రాజకీయ సాధికారత అనే నాలుగు అంశాల ప్రాతిపదికగా ప్రపంచ ఆర్థిక వేదిక తన అధ్యయన వివరాలను వార్షిక నివేదికలుగా వెలువరిస్తుంది. కొన్నేళ్ళుగా మహిళలు విద్య, ఆరోగ్య రంగాలలో ఎంతో పురోభివృద్ధి సాధించారు. ప్రత్యేకించి స్వీడన్ వంటి నార్డిక్ దేశాలలో అంతరాలు దాదాపుగా లేని పరిస్థితి ఏర్పడుతున్నది. మిగతా దేశాలలో కూడా మహిళల పురోగతి మెల్లగానే ఉన్నప్పటికీ, ముందడుగు మాత్రం పడుతున్నది. కానీ తిరోగమనం కనిపించడం మాత్రం ఇదే మొదటిసారి. ప్రపంచమంతా అభివృద్ధి చెందుతున్నట్టు కనిపిస్తున్నా, వాస్తవ పరిస్థితి ఎట్లున్న దో ఈ ప్రపంచ ఆర్థిక వేదిక వెల్లడించిన నివేదిక స్పష్టం చేస్తున్నది. ఈ ఏడాది అభివృద్ధి పోకడలను బట్టి లెక్కిస్తే, మహిళలు పురుషులతో సమానంగా నిలువడానికి విద్యారంగంలో కనీసం పదమూడేండ్లు పడుతుం ది. విద్యారంగం మాత్రమే కొంచెం ఆశాజనకంగా ఉన్నది. విద్యారంగంలో మహిళలకు సమానావకాశాలు దక్కుతున్నప్పటికీ, మిగతా అవకాశాలు మాత్రం దక్కడంలేదు. రాజకీయ భాగస్వామ్యం లో అంతరాలు తొలుగడానికి 99 ఏండ్లు పడుతుందని అంచనా. ప్రపంచవ్యాప్తంగా మహిళల రాజకీ య భాగస్వామ్యం 23 శాతం మాత్రమే ఉన్నది. కార్యస్థలాల్లో సమానావకాశాలు పొందడానికి 217 ఏండ్లు పడుతుందంటే అంతరాలు ఎంతగా పెరిగిపోతున్నాయో అర్థం చేసుకోవచ్చు. 2014లో సాధించిన పురోగతి ప్రకారం ఎనభై ఏండ్లలో సమానత్వం లభిస్తుందని అంచనా వేశారు. కానీ గతేడాది నాటికి ఈ అంచనా 170 ఏండ్లకు పెరిగిపోయింది. ఇప్పుడు ఈ రెండు శతాబ్దాలు గడిచినా తీరని కలగా మిగిలిపోయే పరిస్థితి ఏర్పడ్డది. నిజానికి స్త్రీ పురుష అంతరాలు తొలిగిపోతే ఏ దేశమైనా మరింత సంపన్నం అవుతుంది. చైనాలో అంతరా లు తొలిగిపోతే స్థూల దేశీయోత్పత్తి అదనంగా 2.5 ట్రిలియన్ డాలర్ల మేర పెరుగుతుంది. అమెరికా ఆర్థిక వ్యవస్థ 1,750 బిలియన్ డాలర్ల మేర వృద్ధి చెందుతుంది. ఫ్రాన్స్, జర్మనీ దేశాలు చెరి 300 బిలియన్ డాలర్ల మేర సంపద్వంతం అవుతాయి. మహిళలు అభివృద్ధిలో భాగస్వాములైతే ఏ దేశమైనా బాగుపడుతుందే తప్ప నష్టపోదు. కానీ అభివృద్ధిలో మహిళలను భాగస్వాములను చేయడంలో ప్రభుత్వాలు ప్రత్యేక శ్రద్ధ కనబరుచడం లేదనేది ప్రపంచ ఆర్థిక వేదిక తాజా నివేదికను బట్టి తెలిసిపోతున్నది. ప్రగతి అంటే ఆర్థిక రంగంలో సాధించిన అభివృద్ధి అనే దృక్పథం ప్రపంచ వ్యాప్తంగా బలపడి ఉన్నది. కానీ సామాజికాభివృద్ధిని పరిగణనలోకి తీసుకొని విధానాల రూపకల్పన చేయాలనడానికి నార్డిక్ దేశాలు ఉదాహరణ. ఒక్క మహిళలపై విషయంలోనే కాదు, మొత్తం సామాజికాభివృద్ధిలో నార్డిక్ దేశాలు ముందుండటానికి కారణం అక్కడి ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలే. అందుకే నార్వే, స్వీడన్, ఫిన్‌లాండ్ మొదటి అయిదు స్థానాల్లో ఉన్నాయి. అగ్రరాజ్యంగా గుర్తింపు పొందిన అమెరికా 49వ స్థానంలో కొట్టుమిట్టాడుతున్నది. పశ్చిమాసియా, ఉత్తరాఫ్రికా దేశాలలో అంతరాలకు అక్కడి సామాజిక సంస్కృతి, పాలక వ్యవస్థల స్వభావం ప్రధాన కారణంగా చెప్పవచ్చు. మహిళల సమానత్వానికి సంబంధించి గణనలోకి తీసుకున్న అన్నిరంగాలను ప్రాతిపదికగా చూస్తే భారత్ 108 స్థానంలో ఉన్నది.

# స్పీడ్ బ్రేకర్లు వేయండి సారు



గోపాలపట్నం : అయ్యా పశ్చిమనయోజకవర్గ ఏమ్మెల్యే గారు వినండి నేను మీ నయోజకవర్గ పరిదిలో గల కొత్తపాలేంలో అండర్పాత్వే నుండి నరవను కలుపుతూ పోతున్న 40అడుగుల రహదారిని మాట్లాడుతున్నాను అయ్యా నా మీదుగా ఏన్నో వాహనాలు రయ్ రయ్ మంటూ పోతున్నాయి దీంతో ఏన్నో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి ప్రమాదంలో నామీదపడి గిలగిలలాడు తూ చిన్నా పేద్ద ఆసుపత్రి పాలవుతున్నారు నాకు వాళ్ళకు కూడా దెబ్బలు తగులుతున్నాయ్ నాదెబ్బలు దేవుడేరుగు ఏందుకంటే నాకు అలవాటు అయిపోయిందిల తాగు బోతు నా కొడుకులు అయ్యా వాళ్ళని తిట్టటం లేదయ్యా వాళ్ళని నిత్యం మోస్తున్నాను కాబట్టి నా పిల్లలుగా బావిస్తునిన్నాను. అలాగే కళాశాలకు పోయే పిల్లలు కూడా ప్రమాదాల బారీన పడుతున్నారు ఏన్నీ ప్రమాదాలు జరిగినా పిల్లల జోరు తగ్గలేదు ఏంతమందికి మోరపెట్టు కున్నా వినేనాదుడే లేడయ్యా దయగల పబువులు నామోరాలకించి వేగ నయంత్రిణలుని ఏర్పాటు చేయమని మనవి చేసుకుంటున్నానయ్యా దయసూడండ య్యా దండాలయ్యా మరివుంటానయ్యా సెలవు.

## మృతుని కుటుంబానికి
## స్టీల్ ప్లాంట్ కాంట్రాక్టవర్కర్స్ త్రిఫ్టు సోసైటీ ఆర్థిక సహాయం

గాజువాక: స్టీల్ ప్లాంట్ యన్‌సిపియల్ కంపెనీలో కాంట్రాక్ట్ కార్మికునిగా పనిచేస్తూ ఆనారోగ్యకారణంతో ఇటీవల మృతిచెందిన గొందేశి రామిరెడ్డి భార్య లక్ష్మికి స్టీల్ ప్లాంట్ కాంట్రాక్ట్ వర్కర్స్ త్రిఫ్ట్ సోసైటీ ఆర్థిక సహాయం అందజేసింది. రూ.50వేల చెక్కును మృతిని నివాసంలో సోసైటీ డైరెక్టర్స్ పైలా మోహనరావు, రెడ్డిరమణ, సి.హెచ్.రాముడు చేతుల మీదుగా మంగళవారం అందజేయడం జరిగింది. ఈ సందర్బంగా సోసైటీ కార్యదర్శి మోహన్‌రావు మాట్లాడుతూ దేశంలోనే మొదటి సారిగా విశాఖ స్టీల్ ప్లాంట్ కాంట్రాక్టు కార్మికులకు సోసైటీ నడుపుతున్న ఘనత ఈ సోసైటీకే దక్కుతుందన్నారు. డైరెక్టర్ రెడ్డిరమణ మాట్లాడుతూ ఇప్పటివరకు సుమారు 1100మంది సభ్యులతో రూ.1కోటి 20లక్షల టర్నోవర్‌తో దిగ్విజయంగా నడుస్తుందని అన్నారు. అంతే కాకుండా సోసైటీ సభ్యులు ప్రమాదవసాత్తు మరణించిన వారికి 1లక్ష రుపాయలు ఇన్సురేన్స్, సహజ మరణానికి రూ.70వేలు బాధిత కుటుంబానికి అందజేయడం జరుగుతుందని అన్నారు. అంతేకాకుండా అనేక సంక్షేమ కార్యక్రమాలను నిర్వహిస్తుందని అన్నారు. సోసైటీ సభ్యులు సంస్థ పురోభివృద్ధికి సహాయ సహకారాలందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టు లేబర్ యూనియన్ సి.ఐ.టి.యు ప్రదాన కార్యదర్శి జి.శ్రీనివాసరావు, రామారావు, బుజంగరావు, గొందేశిశ్రీను, సోమేష్, రాము తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా లక్ష దీపోత్సవం




అమలాపురం: స్థానిక ఈదరపల్లి బైపాస్ రోడ్డులో వేంచేసియున్న శ్రీకోనసీమ మహాశాస్తా అయ్యప్ప స్వామి ఆలయం వద్ద కార్తీక పౌర్ణమి సందర్భంగా లక్ష దీపోత్సవం కార్యక్రమాన్ని శనివారం సాయంత్రం నిర్వహించారు. ఉదయం ఆలయం నుండి శ్రీ అయ్యప్పస్వామివారిని బంగారు రధంపై అమలాపురం పట్టణ పురవీధుల గుండా శ్రీ చెన్నమల్లేశ్వర స్వామి ఆలయం వరకు కేరళ వాయిద్యాలతో గ్రామోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాన్ని లైటింగులు, పూలమాలలతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. అలాగే ఉదయం ఆలయం వద్ద దాతల సహకారంతో భారీ అన్న సమారాధన నిర్వహించారు. అనంతరం స్వాములకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గురుస్వాములు, అయ్యప్పస్వామి భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రణాళిక బద్ధంగా చదవాలి
### కస్తూర్భా ప్రాజెక్టు అధికారి శివరామ్‌ప్రసాద్

నర్సీపట్నం : నర్సీపట్నం మండలం వేములపూడి గ్రామంలో ఉన్న కస్తూర్భా బాలికా విద్యాలయంను కస్తూర్భా ప్రాజెక్టు అధికారి శివరామ్‌ప్రసాద్ సందర్శించారు. 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు ప్రతీ తరగతికి వెళ్లి విద్యార్థుల విద్యా ప్రగతిపై ప్రశ్నలు వేసి, వారి ప్రతి స్పందనలకు సంతృప్తి చెందారు. దీనికి గాను 9వ తరగతి విద్యార్థి శ్రావణికి ప్రోత్సాహక బహుమతి అందజేశారు. ఏ విధంగా ప్రణాళికబద్ధంగా చదవాలో తగిన సూచనలు, సలహాలు ఇచ్చారు. గత సంవత్సరం కంటే మెరుగైన ఫలితాలు తీసుకురావడానికి కృషి చేయాలన్నారు. పాఠ్యాంశాలకు సంబంధించిన వివిధ అంశాలను విద్యార్థులకు ఇచ్చి విద్యార్థుల చేత సెమినార్‌ను నిర్వహించాలన్నారు. వివిధ రకాల ప్రశ్నాపత్రాలను డౌన్‌లోడ్ చేసి విద్యార్థుల చేత ప్రాక్టీస్ చేయించాలన్నారు. విద్యార్థులు అందరూ చదువుతో పాటు క్రమశిక్షణ పరిశుభ్రతను తప్పనిసరిగా పాటించాలన్నారు. స్పోకెన్ ఇంగ్లీషు క్లాస్‌లు ఏవిధంగా ఉన్నాయో అడిగి తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ కె.భవానీ, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## బిజెపి మహిళా మోర్చ అధ్యక్షురాలిగా సత్యకళ

నాతవరం : నాతవరం మండల బిజెపి మహిళా మోర్చ అధ్యక్షురాలిగా యాగం సత్యకళ ఎన్నికయ్యారు. ఈ మేరకు మంగళవారం బిజెపి మహిళా మోర్చ జిల్లా అధ్యక్షురాలు శీరంరెడ్డి సావిత్రి ఆధ్వర్యంలో ఎన్నిక జరిగింది. మండల మహిళా మోర్చ అధ్యక్షురాలు యాగం సత్యకళ, సెక్రటరీ దాసరి వరలక్ష్మి, ఉపాధ్యక్షులు పసిల రాజు, జనరల్ సెక్రటరీ పేరూరి అమ్మాజి, జాయింట్ సెక్రటరీ పైల అమ్మాజి, కమిటీ మెంబరు మార్తి దేవిలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు శీరంరెడ్డి చినసత్యం, అనకాపల్లి పార్లమెంట్ కన్వీనర్ కోట్నా శ్రీనివాసరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు పేరూరి బుల్లిదొర పాల్గొన్నారు.

## చంద్రన్న బీమా పంపిణి

భీమినిపట్నం : భీమిలీ మండలం వెంకటాపురం గ్రామంకు చెందిన కోండ్రు అనిత రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా ఆమె భర్త విష్ణుకి 4.30 లక్షలు చంద్రన్న భీమాపరిహారంను భీమిలి ఇన్ ఛార్జ్ సిహెచ్ విజయబాబు జెడ్పీటీసీ దామోదర రావు, జిల్లా మహిళా రూరల్ అధ్యక్షురాలు కురిమిన లీలావతి,అందజేశారు.

## కవి సమయం

# పవిత్రమైన భారతదేశం

పల్లవి : పవిత్రమైన భారతదేశం
పరమావధిగ నడపాలి
పతిత పావన రాఘవరాం
రామనామము పలకాలి. ... 'పవిత్ర'

చరణం : ధరిత్రి దేవత కలలన్నీ...
పుణ్య పుడమిన నెఱపాలి;
త్యాగ ధనులను తలచాలి
పరమ పదమును పరచాలి. ...'పవిత్ర'

చరణం : భావన భాగ్యం కలగాలి
భారత జాతిని కలపాలి
మనిషికి- మనిషి మనమేగా...
ధర్మ గమ్యము చేరాలి. ...'పవిత్ర'

చరణం : ప్రపంచమంతా మనవైపే...
నిచ్చటబోతు చూడాలి...
భారతజాతంతే?
వారికి ప్రేమలు పుట్టాలి. ...'పవిత్ర'

చరణం : ఏదో అంటే... కాదు...
శ్రమ జీవన కావాలి;
శ్రమ పోగులతో...
సంపద నెలకొల్పాలి. ...'పవిత్ర'

...కవితా రచన
మజ్జి శ్యామసుందరరావు
సెల్ నెం: 9290839512

# పంచాంగం


మాసం : కార్తీక, తిథి : పంచమి రా.12.16; ఆరుద్ర రా.8.57; ఉ.వ.6.27ల 7.56.

బుధవారం 08-11-2017

**మేషం** : కీలకమైన వ్యవహారాలలో మెలకువ వహించండి. వృత్తి పనివారు ఇబ్బందులకు గురవుతారు. దూర ప్రయాణాలు ఫలించవు. ఆరోగ్యం విషయంలో చికాకులు ఎదుర్కొంటారు. **వృషభం** : మిత్ర సహాయములతో మీ పనుల్లో పురోభివృద్ధి పొందుతారు. కాంట్రాక్టుదారులకు ఆందోళనలు కొన్ని సందర్భములందు ధన నష్టము సంభవించును. సినీరంగ పరిశ్రమల్లోని వారికి చికాకులు, ఒత్తిడి అధికం అవుతుంది. ప్రభుత్వ మూలక ఇబ్బందులు ఎదుర వుతాయి. ప్రయాణాల లక్ష్యం నెరవేరుతుంది. **మిధునం** : నిరుద్యోగులకు నిరుత్సాహం తప్పదు. వృత్తి వ్యాపారాలు అనుకూలంగా సాగుతాయి. విద్యార్థులు ప్రేమ వ్యవహారాలకు దూరంగా ఉండటం మంచిది. చిన్నతరహా పరిశ్రమల వారికి సంతృప్తి. ఏకాగ్రతతో కృషి చేసినట్లయితే మీ ఆశయం తప్పక నేరవేరుతుంది. ఆకస్మిక ఖర్చులు ఎదురవుతాయి. స్త్రీలకు బంధువర్గాల నుంచి ఒత్తిడి, మొహమాటాలను ఎదుర్కొంటారు. **కర్కాటకం** : నూతన వ్యాపారులకు శ్రీకారం చుడతారు. వ్యవసాయదారులు పంటల్లో లాభాలు గడిస్తారు. బంగారు వ్యాపారులకు అనుకోని సమస్యలు ఎదురవుతాయి. మీ ఉన్నతిని చాటుకునే ఉద్దేశ్యంతో ధనం విరివిగా వ్యయం చేస్తారు. బంధు మిత్రులతో కలిసి విందులు, వినోదాలలో పాల్గొంటారు. విదేశీ ప్రయత్నాలు అనుకూలిస్తాయి. **సింహం** : తల, కాళ్లు, చేతులు, నరాలకు సంబంధించిన చికాకులు అధికం అవుతాయి. వివాహ విషయంలో ఆలస్యం అవుతుంది. వాహనయోగం పొందుతారు. పాత మిత్రుల కలయికతో గత అనుభవాలు జ్ఞప్తికి వస్తాయి. ఆస్తి వ్యవహారాలలో సోదరీ సోదరుల నుంచి చికాకులు తప్పవు. ప్రముఖుల కలయిక సాధ్యం కాదు. **కన్య** : చిన్నారుల విషయంలో పెద్దలుగా మీ బాధ్యతలను నిర్వర్తిస్తారు. పూర్వ మిత్రుల కలయిక మీకు ఎంతో సంతృప్తినిస్తుంది. స్పెక్యులేషన్ కలసిరాగలదు. నిరుద్యోగులు చేపట్టిన ఉపాధి పథకాలలో రాణిస్తారు. ఆధ్యాత్మిక విషయాలపట్ల ఆసక్తి పెంచుకుంటారు. కుటుంబ సమస్యల నుంచి బయటపడతారు. **తుల** : బ్యాంకులు ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. విద్యాసంస్థలలో వసతి లభిస్తుంది. ప్రియతము లను కలుసుకుంటారు. కొత్త ప్రాజెక్టులు చేపడతారు. ఉద్యోగంలో మానసిక అశాంతి, చికాకులు సంభవిస్తాయి. భాగస్వామిక వ్యాపారాలు, జాయింట్ వెంచర్లు లాభసాటిగా సాగుతాయి. చేతివృత్తులు, చిరు వ్యాపారులకు అశాజనకం. **వృశ్చికం** : గృహోపకరణాలు, వాహనం, విలువైన వస్తువులు అమర్చు కుంటారు. రావలసిన ధనంలో కొంత మొత్తం అందుకుంటారు.ప్రముఖులకు కానుకలు సమర్పించి ప్రసన్నం చేసు కుంటారు. **ధనుస్సు** : మీ ఆలోచనలు, పథకాలు కార్యరూపం దాల్చు తాయి. వ్యాపారాభివృద్ధికి చేపట్టిన పథకాలు, ప్రణాళికలు మంచి ఫలితాల నిస్తాయి. రుణయత్నాలలో ఆటంకాలు తొలగిపోయి రావలసిన ధనం చేతికి అందుతుంది. మీ ఆలోచనలు, పథకాలు గోప్యంగా ఉంచండి. అనుకున్న పనులు సకాలంలో పూర్తి కాగలవు. **మకరం** : సమయానికి కావలసిన వస్తువు కనిపించకపోవచ్చు. మీ ఆగ్రహావేశాలు అదుపులో ఉంచుకోవటం మంచిది. నిర్మాణ పనులు, మరమ్మతులలో ఏకాగ్రత వహిం చండి. అనుకున్న పనులు ఒక పట్టాన పూర్తి కావు. **కుంభం** :చేపట్టిన పనులు కొంత ఆలస్యంగానైనా సంతృప్తికరంగా పూర్తి కాగలవు. నిరుద్యోగులకు ఇంటర్వ్యూలు, రాత పరీక్షలలో మెలకువ అవసరం. **మీనం** :ఆరోగ్యంలో తగు జాగ్రత్తలు అవసరం. బ్యాంకింగ్ పనులు మందకొడిగా సాగుతాయి.

# పోలి స్వర్గం

## సంకీర్తన



కార్తీకమాసం చివరిరోజును పోలి స్వర్గంగా వ్యవహరిస్తారు. హరిహరులకు ఇష్టమైన కార్తీకమాసం ఎన్నో రకాలుగా విశిష్టమైనది. ఈ మాసం ముగింపు సందర్భంగా వత్తులతో దీపాలను వెలిగిస్తారు. భగవంతుని ముందు ఉసిరికాయలపై దీపాలను వెలిగించడం సంప్రదాయంగా వస్తోంది.

ఈ రోజున మహిళలు ప్రాతఃకాలంలో లేచి స్నానాదులు ముగించి దేవాలయాల్లో పూజలు చేసి అనంతరం కోనేరుల్లో దీపాలను వెలిగించి వదిలిపెడుతారు. బియ్యపుపిండితో చేసిన దీపాలను ఎక్కువగా వాడుతారు.

పురాణగాథ

ఈ పర్వదినానికి పోలిస్వర్గం అని ఎందుకు వచ్చిందో అని తెలిపేందుకు ఒక కథ వుంది. పూర్వం కృష్ణాతీరంలో ఇద్దరు దంపతులు వుండేవారు.

వీరికి నలుగురు కుమారులు. అందరికి పెళ్లిళ్లు అయ్యాయి. చిన్న కోడలు పేరు పోలి. అమాయకురాలు. అత్తతో పాటు తోడికోడళ్లు ఆమెను అనేక రకాలుగా కష్టాలకు గురిచేసేవారు. అన్నింటిని పోలి మౌనంగా భరించేది.

కార్తీకమాసం ప్రారంభం కావడంతో ఆమె పూజలు చేయడాన్ని గమనించిన అత్తా, తోడికోడళ్ల ఆమెను ఇంటిలోనే వుంచి ఆలయానికి వెళ్లేవాళ్లు. వీరు ఆలయంలో వున్నా మనస్సంతా పోలి ఇంట్లో ఏంచేస్తుంది అన్న దానిపైనే ఆలోచించేవారు.

ఇంట్లో వున్న పోలి తన బాధలను విష్ణుమూర్తితో విన్నవించుకునేది. నిత్యం ప్రార్థనలు చేసేది.

కార్తీకమాసం ముగింపు సమయంలో ఆమె మొరను ఆలకించిన ఆ పరంధాముడు తన దూతలను పిలిచి స్వర్ణ విమానంలో ఆమెను వైకుంఠానికి తీసుకురావాలని ఆజ్ఞాపించాడు. భగవంతుని ఆనతి మేరకు దూతలు తమ సందేశాన్ని పోలికి వినిపించారు. పరమానందభరితురాలైన పోలి విమానాన్ని ఎక్కింది.

ఆ సమయంలోనే గుడి నుంచి వచ్చిన అత్తా, కోడళ్లు పోలితో పాటు తాము వైకుంఠానికి వెళ్లాలని కోరారు.

అయితే విష్ణుదూతలు అందుకు నిరాకరించడంతో విమానం ఎక్కుతున్న పోలి కాళ్లను అత్త పట్టుకుంది.

ఆమె కాళ్లను మొదటి కోడలు, మొదటి కోడలు పాదాలను రెండో కోడలు, రెండో కోడలు కాళ్లను మూడోకోడలు పట్టుకున్నారు. దీంతో ఆగ్రహించిన విష్ణుదూతలు అత్త చేతులను ఖండించారు. దీంతో ఆమెతో పాటు ముగ్గురు కోడళ్లు కిందపడిపోయారు. పోలి విమానంలో వైకుంఠానికి చేరుకుంది. ఎన్ని ఆటంకాలు కల్పించినా నిర్మలమైన భక్తితో శ్రీమహావిష్ణువును ప్రార్థించి పోలి వైకుంఠానికి చేరుకున్న రోజును పోలిస్వర్గంగా పండగ నిర్వహిస్తున్నారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS PVT. LTD., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
విజయభాను క్లాసిఫైడ్స్
Minimum 7 days
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

# ఘనంగా సీపీఐ శాఖ మహాసభలు



బలిఘట్టంలో సీపీఐ మహాసభలు జరుగుతున్న దృశ్యం

నర్సీపట్నం : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పేదలను ఆదుకోవడంలో పూర్తిగా విఫలమయ్యాయని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ అన్నారు. నర్సీపట్నంలోని కృష్ణాపురం, బలిఘట్టంలో ఈ సభలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాలేపల్లి వెంకటరమణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నెల రోజుల్లోనే స్విస్‌బ్యాంకులో నల్లధనాన్ని బయటకు రప్పించి పేదలకు పంచుతామని చెప్పామన్నారు. జన్‌ధన్ అకౌంట్లు ఓపెన్ చేసి ఉంటే ఈ నల్లధనాన్ని పంచుతామని చెప్పి 1000 రోజులు పూర్తవుతున్నా ఏమి జరగలేదని ఎద్దేవా చేశారు. అలాగే నోట్ల రద్దు పేరుతో సామాన్య ప్రజలు ఇబ్బందులు పడ్డారని ధనికులు ఎవరూ ఇబ్బంది పడలేదన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతీ సంవత్సరం 2కోట్ల ఉద్యోగాలు ఇస్తామని కేంద్ర ప్రభుత్వం చెప్పిందని అది నేటికి నేరవేర్చలేదన్నారు. జిఎస్టీ వల్ల ధనికులకు ఏ ఇబ్బంది కలగలేదని, సామాన్యుల నిత్యవసర వస్తువులపై ఈ ప్రభావం పడిందని, తద్వారా సామాన్యులు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. అలాగే నిరుద్యోగ భృతి నేటికి ఇవ్వలేదన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శివలంక కొండలరావు, జిల్లా సహాయ కార్యదర్శి నల్లబెల్లి శ్రీరామ్మూర్తి, నర్సీపట్నం పట్టణ కార్యదర్శి రుత్తల పెదబుజ్జి, సీనియర్ నాయకులు ఎస్.అచ్చయ్య, సిపిఐ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



**ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ స్టాఫ్ నర్సులు ఎదుర్కొంటున్న సమస్యలను, ప్రైవేట్ ఆసుపత్రిలో పనిచేస్తున్న స్టాఫ్‌నర్సుల సమస్యల గురించి, ఎన్‌ఓఎ-ఏపీ నర్సింగ్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు సువ్వారి రమేష్‌కుమార్, ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు, వాసుపల్లి గణేష్‌కుమార్‌కు వినతిపత్రం అందజేస్తూ ప్రభుత్వ ఆసుపత్రిలో కాంట్రాక్ట్ బేసిస్‌లో పనిచేస్తున్న స్టాఫ్‌నర్సుల సర్వీస్‌ను రెగ్యులర్ చేయమని వినతిపత్రం అందజేశారు. ఈ సమావేశంలో ఎం.రాజేష్, కె.శంకరరావు, ఎన్.సుబ్బలక్ష్మి, అనీల్‌కుమార్, జి.రోజారాణి, టి.దినేష్‌కుమార్, జి.చంద్రకళ, సత్యన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.**

# దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీకి పెరుగుతున్న ఆదరణ



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న సతీష్‌వర్మ

మాడుగుల : కాంగ్రెస్ పార్టీకి దేశ వ్యాప్తంగా ఆదరన పెరుగుతోందని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతిధి పిన్నమరాజు సతీష్ వర్మ తెలిపారు. మంగళవారం మండలంలో ఎం.కోడూరు గ్రామంలో అయన విలేఖర్లుతో సమవేశంలో మాట్లాడుతూ యువనాయకుడు రాహుల్ గాంధీ ఆద్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి పదంలో ప్రయాణిస్తుందన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ విదానాలతో ప్రజలు విసిగిపోతున్నారన్నారు. నోట్లు రద్దు, జిఎస్‌టి అమలు కారణాల వల్ల చిన్న పరిశ్రమలు వారు తీవ్రంగా నష్టపోయారన్నారు. ఉపాధి కూలీలకు కూలి అందడం లేదని, రైతుల పండించిన పంటకు కనీస గిట్టుబాటు ధర లభించడం లేదని, గత నాలుగేళ్ల కాలంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇన్‌పుట్ సబ్‌సిడిని ఒక్కసారి కూడా రైతులుకు అందించలేకపోయాయన్నారు. నేటికీ కాంగ్రెస్ పార్టీలో చేపట్టిన విదానాలే అమలవుతున్నాయన్నారు. పోలవరం ప్రాజెక్టు, సుజల స్రవంతి వంటి ప్రాజెక్టుల నిర్మాణం కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రారంభించిందే నన్నారు. ప్రధాన మంత్రి రోజ్‌గార్ యోజన కింద గృహలకు రూ.2 మంజూరు చేస్తున్న పథకం తమ ప్రభుత్వంలో ప్రారంభించిందే నన్నారు. ఇందిరాగాంధీ శత జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని ఈనెల 15న ఏజెన్సీ ప్రాంతమయిన చింతపల్లిలో రాష్ట్రస్థాయి గిరిజన సదస్సును నిర్వహిస్తున్నామని ఈ సదస్సుకు కాంగ్రెస్ నాయకులు పిసిసి అధ్యక్షుడు రఘువీరారెడ్డి, మాజీ మంత్రి బాలరాజు, పల్లంరాజు, మాజీస్పీకర్‌నాదేండ్ల మనోహర్, ద్రోణంరాజు శ్రీనివాస్, తదితరులు హజరువు తారన్నారు.అలాగే 9న చోడవరం డివిజన్ విజయరామరాజు పేటలోను, 17 న చీడికాడ మండలంలోను ఇందిర జయంతి ఉత్సవాలను నిర్వహించనున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాడుగుల చీడికాడ మండలాల కాగ్రెస్ పార్టీ అద్యక్షులు శానాపతి గంగాధర్, బోడ్డి శ్రీనివాస్, మాడుగుల మాజీ కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు శానాపతి కొండలరావు, మాడుగుల బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు పడాలకొండలరావు తదితరులు పాల్గొన్నారు.

# వైకాపా పార్లమెంట్ ఇన్‌చార్జ్ మాజీ ఎమ్మెల్యే తైనాలకు ఘనంగా సన్మానం



గాజువాక: వైయస్‌ఆర్ నాయకులు తిప్పల దేవన్ ఆద్వర్యంలో మంగళవారం జిల్లా వైకాపా అధ్యక్షులు, పార్లమెంట్ ఇంచార్జ్ గా మాజీ ఎమ్మెల్యే తైనాల విజయకుమార్ నూతనంగా నియమితులైన సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛానిచ్చి ఘనంగా సన్మానించారు. నియోజకవర్గ శ్రేణులు ఆయనకు అభినందనలను తెలిపారు. ఈ సందర్భంగా తైనాల మాట్లాడుతూ జిల్లాలో వైకాపాను బలోపేతం చెయవలసివుందని అన్నారు. అన్ని నియోజకవర్గంలో వైకాపా కార్యకర్తలు సైనికులా పనిచేసి రాష్ట్రంలో వైకాపా అధికారంలోనికి వచ్చేవిధంగా కృషి చేయాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న మోసాలు, రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన అమలు కాని హామీలను ప్రజలకు వివరించాలని అన్నారు. వచ్చే ఎన్నికలలో విజయ ఢంకా మోగించేవిధంగా అందరూ కలిసి కట్టుగా పనిచేయవలసిన అవసరం ఉందని అన్నారు. రాష్ట్ర వైకాపా అధ్యక్షులు జగన్‌మోహన్‌రెడ్డి తలపెట్టిన ప్రజా సంకల్పయాత్రను జయప్రదం చేసే విధంగా కార్యకర్తలు కృషి చేయాని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైకాపా నేతలు మార్డపూడి పరదేశి, పల్లాపెంటారావు, చిత్రాడవెంకటరమణ, నక్కవెంకటరమణ, రాజానవెంకట్రావు, పల్లాచినతల్లి తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారికి ఆదుకున్న చంద్రన్న బీమా



మాడుగుల : కుటుంబంలో అందరిని కోల్పోయి ఎకాకిగా మిగిలిన చిన్నారికి టిడిపి ప్రవేశ పెట్టిన చంద్రన్న బీమా పథకం దిక్కయి ఆదుకుందని మాడుగుల టిడిపి మండల పార్టీ అద్యక్షుడు మజ్జి రామారావు పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని గొటివాడ అగ్రహారం గ్రామంలో బాదిత కుటుంబంలో మిగిలిన ఆర్లి భవత్‌కుమార్(9)కు రూ. 5000 రూపాయిల చంద్రన్న బీమా నగదును టిడిపి నాయకులు అందించారు. ఈసందర్భంగా రామారావు మాట్లాడుతూ గోటివాడ ఆగ్రహారం గ్రామానికి చెందిన ఆర్లి దేముళ్లు కూలి పనులు చేసుకుని జీవించే వాడని, అనారోగ్యంతో కొద్ది రోజుల క్రితం మృతిచెందడంతో కుమారుడయిన భరత్ కుమార్‌కు చంద్రన్న భీమా పథకం కింద రెండు లక్షలు మంజూరు చేయడం జరిగిందన్నారు. తోలివిడతగా ఐదువేల రూపాయిలు అందించడం జరిగిందని,మిగతా లక్షా 95వేలు రూపాయిలు బాంక్ ఆకౌంట్‌కు జమచేయడం జరుగుతుందన్నారు. ఆర్లి దేముళ్లు కుంటుంబానికి సంబందించి మూడేళ్ల క్రితం భార్య, పెద్ద కుమారుడు దిలీప్ చనిపోవడం జరిగిందన్నారు. 4వ తరగతి చదువుతున్న భరత్ కుమార్‌కు, నాయనమ్మ ఆర్లి అప్పలనరసమ్మకు చంద్రన్న బీమా ద్వారా వచ్చిన రెండు లక్షల రూపాయిలు అసరాగా నిలిచాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఒంట్రు గంగమ్మ కృష్ణ, సర్పంచ్ మాడ్సి వెంకటలక్ష్మి, అప్పారావు, నందారపు అప్పలసత్యన్నారాయణ, వెలుగు సిసి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# పరవాడలో ప్రభుత్వ స్థలముకు స్కెచ్

- హెచ్చరిక బోర్డులు వున్నపెచ్చిరేగిపోతున్న భూఅక్రమదారులు
- అక్రమదారులుపై చర్యలు శూన్యం
- పుష్కలంగా రాజకీయ నాయకులు అండదండలు
- నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న రెవిన్యూ అధికారులు



పరవాడ:పరవాడ మండలములో భూఅక్రమదారులు పెచ్చిరెగిపోతున్నారు. ప్రభుత్వ స్థలములో హెచ్చరిక బోర్డులు వున్న లెక్క చేయకుండా ప్రభుత్వ స్దలమును అక్రమించుకోవడానికి కొంతమందిస్కెచ్ వేసారు. వివరాలుకు వెళ్ళితే పరవాడసర్వే నెంబర్ ఒకటిలో గల ప్రభుత్వ స్థలములో హెచ్చరిక బోర్డులు వున్న పట్టించుకోకుండా ఆక్రమణదారులు పెచ్చిరేగిపోయి ఆ సర్కార్ స్దలమును చదునుచేసి గ్రావెల్‌ను వేసారు. అయినప్పటికీ రెవిన్యూ అధికారులు మాత్రము హెచ్చరించి వదిలేస్తున్నారు తప్ప ఎటువంటి క్రిమినల్ కేసులుపెట్టడము లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. వీరికి రాజకీయ నాయకుల అండదండలు పుష్కలంగా వుండటము వల్లనే రెవిన్యూ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నరని విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైన రెవిన్యూ అధికారులు పూర్తి స్థాయిలో స్పందించి ఆక్రమణ దారులు నుండి ప్రభుత్వస్థలమును కాపాడాలని పలువురు కోరుతున్నారు.

## ఘనంగా శ్రీశ్రీశ్రీ బోయాలమ్మ తల్లి జాతర



పండుగలో పాల్గొన్న ప్రత్యేకాధికారి మహాలక్ష్మి

నర్సీపట్నం : ధర్మసాగరం గ్రామంలో శ్రీశ్రీశ్రీ బోయాలమ్మ తల్లి వారి జాతర అంగరంగ వైభవంగా జరిగింది. చివరి రోజు మంగళవారం డాన్స్‌బేబిడ్యాన్స్, సినిడూప్‌డాన్స్, మ్యూజికల్ ఆర్కెస్ట్రా, బుర్ర కథ, సాంఘిక నాటకం, కన్నుల విందుగా జరిగాయి. అనంతరం అమోఘమైన బాణసంచాతో బోయాలమ్మ వారిని అలరించారు. నర్సీపట్నం మండల ప్రత్యేకాధికారి సిహెచ్. మహాలక్ష్మి పాల్గని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ పండుగలో ఎంపిపి సుకల రమణమ్మ, టీడీపీ సీనియర్ నాయకులు సుకల అప్పలనాయుడు, గ్రామ యూత్ నాయకులు పెట్ల బుజ్జి, గ్రామ యువకులు అధిక సంఖ్యలో పాల్గొని పండుగను విజయవంతం చేశారు.

## గ్రామాల్లో పూర్తిస్థాయి మౌలిక వసతులు

### మాజీ మంత్రి మణికుమారి

కొయ్యూరు : గ్రామాల్లో పూర్తిస్థాయిలో మౌలిక వసతులు కల్పనకు తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం కృషి చేస్తుందని మాజీ మంత్రి, టీడీపీ రాష్ట్ర నాయకులు మత్స్యరాజ మణికుమారి అన్నారు. మండలంలో ఆడాకుల, ఆర్.కొత్తూరు పంచాయతీల్లో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ జెండా దిమ్మను ఆవిష్కరించారు. అనంతరం ఇంటింటా తిరిగి ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు గ్రామాల్లో సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన గ్రామ సభ జరిగింది. ఈ సందర్భంగా మణికుమారి మాట్లాడుతూ దీర్ఘకాలికంగా ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామన్నారు. టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు ప్రసాద్ మాట్లాడుతూ అర్హత ఉండి పింఛన్ అందని వారిని గుర్తించి, జనవరి నుంచి మంజూరయ్యేలా చూస్తామన్నారు. ఎన్టీఆర్ గృహ కల్పనలో మంజూరైన ఇళ్ల నిర్మాణ సామగ్రి ధరలను దృష్టిలో ఉంచుకొని అదనంగా సాయం అందించేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కారక్రమంలో ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు బర్రా నాగరాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ డి.చిట్టిబాబు, పార్టీ మండల అధ్యక్షులు కె.రామ్మూర్తి, నాయకులు ఎం.చెన్నారెడ్డి, ఎల్.భీమరాజు, ఎ.చిరంజీవి ఉన్నారు.

# సీటు రమేశ్ మృతికి సంతాపం

దేవరాపల్లి : సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సి హె చ్ .రమేశ్ మృతి పట్ల మండలం లొని పలు ప్రజా సంఘాలు తీవ్ర సంతాపం తెలిపారు. ఆయన గత కొద్దీ రోజులుగా ఆనారోగ్యం తో బాధ పడుతూ మంగళవారం మరణించారు అన్న విషయం తెలుసుకున్న ప్రజా సంఘాల నాయకులు, అభిమానులు విశాఖపట్నానికి తరలివెళ్లారు. రమేశ్ నిత్యం ప్రజా పోరాటాల్లో ఉండి సమస్యల పరిష్కరంలో ముందుండేవారన్నారు. ఆయన మరణం ప్రజా సంఘాలకు తీరనిలోటని వ్యవసాయ కార్మిక సంగం జిల్లా కార్యదర్శి డి .వెంకన్న .సిపిఎం మండల కార్యదర్శి సి.హెచ్. రాజు, కేవీపీస్ జిల్లా నాయకులు కాటపల్లి అప్పారావులతో పాటు అంగన్వాడీ ఆశా మిడ్ మీల్, వివిధ ప్రజా సంఘాల నాయకులు విచారం వ్యక్తం చేశారు.

## నకిలీ ఎల్‌పిసిలతో ఇళ్ళు కడితే చర్యలు తప్పవు

### పరవాడ తహశీల్దార్ మల్లేశ్వర్రావు

పరవాడ : పరవాడమండలం లోని ఎంతటీవరైనానకీలీ ఎల్పీసీలు సృష్టించి అక్రమ కట్టడాలకు పాలు పడితే వారిపై క్రిమినల్ చర్యలు తీసుకుంటాము అని పరవాడ తహశీల్దార్ మల్లేశ్వరరావు అన్నారు. అంతేకాక ప్రభుత్వ భూములు ఆక్రమణ దారులు పై క్రిమినల్ చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇదే విషయంపై స్థానిక పోలీస్‌స్టేషన్ లో ఫిర్యాదు చేసియు న్నామని, ఎవరైన ఇటువంటి చర్యలకు పాలుపడితే తమ దృష్టికి తీసుకు వస్తే తగు చర్యలు చేపడతామని ఈ సందర్భంగా అయన అన్నారు.

## 50శాతం రాయితీపై వరిగడ్డి కోత యంత్రాలు

### పశువైద్యాధికారి అనిల్‌కుమార్

రోలుగుంట : పాడి రైతులకు గడ్డి కోత యంత్రాలను 50శాతం రాయితీపై అందిస్తున్నామని మండల పశువైద్యాధికారి అనిల్‌కుమార్ తెలిపారు. రోలుగుంట పశువైద్య కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ ఈ ఏడాది ఎస్సీ, ఎస్టీ పాడి రైతులకు మాత్రమే రాయితీపై పథకాలు అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రస్తుతం ఎస్టీ లబ్ధిదారులకు మాత్రమే రూ.810 చెల్లిస్తే మన కోడి పథకం కింద రూ.4560 విలువ చేసే 45 కోడి పిల్లలను రెండు విడతలుగా అందిస్తామన్నారు. క్షీరసాగర పథకం ఎస్సీ లబ్ధిదారులకు అందుబాటులో ఉందని, యూనిట్ ధర రూ.9,391 కాగా రైతులు రూ.2464 చెల్లించాలన్నారు. ఈ పథకం కింద పశువులకు అవసరమైన 365 కిలోల దాణా, కాలుష్యం టానిక్ ఏడాది పాటు అందజేస్తామన్నారు. అజోల్లా పథకం కింద ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులు యూనిట్ ధర రూ.3250కు గాను 90 శాతం రాయితీ పోగా రూ.325 చెల్లించాల్సి ఉంటుందని అన్నారు. లేగదూడల సంరక్షణకు ఉద్దేశించిన సునందిని పథకం ఎస్సీ లబ్ధిదారులకు మాత్రమే వర్తిస్తుందన్నారు. యూనిట్ ధర రూ.3330 కాగా 50 శాతం రాయితీ పోగా రైతు రూ.1675 చెల్లించాలన్నారు. ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవాలంటే లేగదూడలు 3-6 నెలల వయస్సు ఉండాలన్నారు. ఈ పథకం కింద ఏడాదికి 260 కిలోల పశుదాణా, బీమా సదుపాయం ఉంటాయన్నారు.

## కొత్తకోట పిఎసిఎస్‌లో రుణాలు పంపిణీ




రుణాలు అందజేస్తున్న దృశ్యం

రావికమతం : కొత్తకోట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారా వ్యాపార రుణాలు మంగళవారం రుణాలు అందించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు డిసిసిబి డైరెక్టర్ గుమ్ముడు సత్యదేవా మాట్లాడుతూ తమ సొంత నిధులతో ఈ రుణాలను అందజేస్తున్నామన్నారు. సంఘంలో భూములు లేని రైతులకు అప్పులు ఇవ్వాలన్న సంకల్పంతో రెండేళ్ల క్రితం విస్తర్ణ తయారీకి రుణాలు అందించామన్నారు. వారంతా సకాలంలో చెల్లించిన రైతులకు సంఘంలో పిక్సిడ్ డిపాజిట్ రూ.32లక్షలు నుండి 15 మందికి 10లక్షల రుణాలు అందించామన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం సిఇఒ గుర్రాల రఘు, సిబ్బంది ఎస్.రాజారావు, ఎంవి.రమణ, సతీష్, మహాలక్ష్మినాయుడు పాల్గొన్నారు.

# పదోతరగతి విద్యార్థులకు అవగాహన

భీమునిపట్నం: భీమిలి పండిట్ నెహ్రు మునిసిపల్ ఉన్నత పాటశాల ఆవరణ లో నాలుగు మునిసిపల్ హై స్కూలల్లో పదో తరగతి విద్యార్థులకు అవగాహనా సమావేశాన్నినిరవహించారు. ఈ కార్యక్రమానికి భీమిలి జోనల్ కమిషనర్ బి.సన్యాసినాయుడు అధ్యక్షత వహించారు. మునిసిపల్ పాటశాల రాష్ట్ర ఎడ్యుకేషనల్ కోర్డినేటర్ సి.హెచ్.చిట్టిబాబు మాట్లాడుతూ మునిసిపల్ యాజమాన్యంలో పనిచేస్తున్న ఉపాద్యలు పదో తరగతి లో 10/10 గ్రేడ్లను ఎక్కువ సంఖ్యలో సాదించేందుకు కృషిచేయాలని,ఉత్తమ ఫలితాలు సాదించెందుకు ఇప్పటినుంచే కార్యాచరణ సాగాలన్నారు.దీనిలో జీ.వి.ఎం.సి.విద్యాదికారి లక్ష్మినరుసు ,జిల్లా కోర్డినేటర్ సుబ్బారావు,హైస్కూలు ప్రదానో పదేయులు రాధాకుమారి, ఈశ్వరరావు పాల్గొన్నారు.

# ఇద్దరు ఉద్యోగులు సస్పెండ్



సింహాచలం : సింహాచలం దేవస్థానం భూపరిరక్షణ విభాగం సూపరిండెంట్, ఇనస్పెక్టర్, కార్యనిర్వహణాధికారి కోడూరి అచ్చుత రామచంద్రమోహన్ సస్పెండ్ చేసారు. అదేవిధంగా ఏఈఓకు షోకాజ్ నోటీసులను జారీచేశారు. సస్పెండ్ చేసిన ఉద్యోగులు ఇద్దరు విజయవాడ దేవస్థానంకు చెందిన వారు కనుక ఆ దేవస్థానంకు సస్పెండ్ ఉత్తర్వులను అంతర్జాలం ద్వారా పంపటం జరిగిందని అధికారవర్గాలు తెలిపాయి. భూపరిరక్షణకు సంబందించిన అధికారులు ఇటీవల దేవస్థానం కు చెందిన స్థలాల్లో అక్రమ నిర్మాణాలు చేపట్టించించారని షోషల్ మీడియాలో ఫోన్ వాయిస్ హల్చల్ చేయటం జరిగింది. ఇందుకు సబంధిచి కార్యనిర్వహణాధికారి ఓ రహస్య టీంను ఏర్పాటు చేసి షోషల్ మీడియాలో హల్చల్ జరిగిన విషయంపై వివరాలను సేకరించిన పిదప ఇద్దరు ఉద్యోగులను సస్పెండ్ చేయటం జరిగిందని అధికార వర్గాలు తెలిపాయి.

**లింక్ ఒరిజినల్ డాక్యుమెంట్స్ పడిపోయినవి**

జామి సూర్యనారాయణరెడ్డి అను నేను 07-10-2017న కృష్ణానగర్ నుండి ఉప్పాడు బండిమీద వస్తుండగా నాయొక్క ఇంటి తాలూకా లింక్ ఒరిజినల్ డాక్యుమెంట్స్ దారిలో పడిపోయినవి.
Document No. 432/1994
Survey No.223/77
ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది అడ్రస్‌కు తెలియజేయవలెను.

జామి సూర్యనారాయణరెడ్డి
S/o. లేటు అప్పలరెడ్డి
కృష్ణా కాలనీ,
భీమునిపట్నం.
సెల్ నెంబర్ : 9866047058

# మానసిక మరియు వ్యక్తిత్వ వికాశంపై విద్యార్థులకు అవగాహన సదస్సు



యానాం : విద్యార్థిని విద్యార్థులలో మానసిక మరియు వ్యక్తిత్వ వికాశం పెంపొందించాలనే లక్ష్యంతో యానాం విద్యాశాఖా పరిధిలో ఉన్నటు వంటి ప్రభుత్వ ఉన్నత పాఠశాలల విద్యార్థులకు మంగళవారం స్థానిక చిల్డ్రన్స్ ఆడిటోరియం నందు సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రాంతీయ పరిపాలనాధికారి దవులూరి సుబ్రమణ్యేశ్వర రావు, ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ త్రిమూర్తులు రాయుడు, ఎండి సర్వ శిక్షా అభియాన్ అసిస్టెంట్ డిస్ట్రిక్ ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ కమిడి ప్రభాకర్, ఇన్‌చార్జ్ ప్రాంతీయ విద్యాశాఖాధికారి శక్తివేల్, కమలానెహ్రూ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయులు రాధాకృష్ణన్, రాజీవ్‌గాంధీ ప్రభుత్వ ఇంగ్లీషు మీడియం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జివి సూర్యనారాయణ పాల్గొన్నారు. అనంతరం ప్రాంతీయ పరిపాలనాధి కారి దవులూరి సుబ్రమణ్యేశ్వరరావు విద్యార్థు లను ఉద్దేశించి ప్రసంగించారు.

విద్యార్థులకు మానసిక మరియు వ్యక్తిత్వ వికాశంపై డాక్టర్ త్రిమూర్తులు రాయుడు, ఎండి. అవగాహన కల్పించారు. విద్యార్థులను ప్రోత్స హించాలనే ఉద్దేశ్యంతో డాక్టర్ త్రిమూర్తులు ఆరుగురు పాఠశాల టాపర్స్‌కి నగదు బహుమతి అందచేశారు.

# ప్రజా ఉత్సవాలకు ఉపరాష్ట్రపతి వెంకయ్యకు ఆహ్వానం

యానాం : కేంద్ర పాలిత ప్రాంతమైన యానాంలో ప్రతియేటా జనవరి 6 నుండి మూడు రోజులపాటు నిర్వహించే ప్రజా ఉత్సవాల్లో పాల్గొనాలని ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడుకు ఆహ్వానం పలికారు. ఇప్పటికే ఢిల్లీలో కలిసిన పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి క్రిష్ణారావు ఉపరాష్ట్రపతి జిల్లా పర్యటన నేపధ్యంలో రాజమండ్రి విమానాశ్రయంలో కలిసారు. ఈ ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా హాజరుకావాలని కోరారు. దీనిపై వెంకయ్యనాయుడు సానుకూలంగా స్పందించారు. త్వరలో ఈ అంశానికి సంబంధించి తేదీని ఖరారుచేస్తూ ఉపరాష్ట్రపతి ఫేసీ నుంచి త్వరలో అధికారికంగా వర్తమానం రావలసి ఉందని మంత్రి మల్లాడి తెలిపారు. అదేవిధంగా విమానాశ్రయంలో ఎపి ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడుని కూడా మర్యాదపూర్వకంగా కలిసారు. యానాంకు సంబంధించిన సమస్యలు, జిల్లాకు సంబంధించి మత్స్యకారుల సమస్యలు తదితర అంశాలను చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్ళారు. ఈ అంశంపై చర్చించేందుకు సిఎం ప్రత్యేక కార్యదర్శి సతీష్‌చంద్రతో తేదీనీ ఖరారు చేస్తామని సిఎం తెలిపారు. ఈ విషయంపై ఈ వారంలో మంత్రి మల్లాడి విజయవాడ వెళ్లనున్నారు.

# శ్రీప్రకాష్ సినర్జీలో ఘనంగా సి.వి.రామన్ జయంతి



విశాఖపట్నం : మంగళవారం ప్రముఖ విజ్ఞాన శాస్త్రవేత్త డాక్టర్ సి.వి.రామన్ 199వ జన్మదిన వేడుకలను శ్రీ ప్రకాష్ సినర్జీ స్కూల్‌లో ఘనంగా నిర్వహించబడినవి. వైస్ ప్రిన్సిపల్ నీరా ప్రసాద్, భౌతికశాస్త్ర అధ్యాపకుడు చలపతి ఆధ్వర్యంలో పాఠశాల ఆవరణలోగల రామన్ శిలా విగ్రహానికి పూలమాల వేసి ఆయనను స్మరించుకున్నారు. ఆయన ప్రతిభను కొనయాడుతూ ప్రసంగించారు. భౌతికశాస్త్ర అధ్యాపకుడు చలపతి మాట్లాడుతూ నేటితరం విద్యార్థులు తమ ఆలోచనలకు పదునుపెట్టి పరిశోధనలు గావిస్తే ఎందరో సి.వి.రామన్‌లు కాగలరని అన్నారు. ఈ సందర్భంగా తూర్పుగోదావరి జిల్లి ప్రభుత్వంచే నిర్వహించబడిన చెకుముకి టాలెంట్ టెస్ట్‌కు సుమారు 400 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో శ్రీప్రకాష్ సినర్జి డైరెక్టర్ సిహెచ్ విజయప్రకాష్, సీనియర్ ప్రిన్సిపాల్ ఎం.వి.వి.ఎస్. మూర్తి, వైస్ ప్రిన్సిపల్ నీరా ప్రసాద్, సైన్స్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

# కరాటేలో సుభ్రమణ్యం ప్రతిభ

తాళ్లరేవు : రాజమహేంద్రవరంలో ఇటీవల జరిగిన 4వ ఎపి స్టేట్ కరాటే పోటీలో తాళ్లరేవుకు చెందిన బి. సుబ్రమణ్యం ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానాన్ని సాధించారు. స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీలో బ్లాక్ బెల్ట్ విభాగంలో స్కిప్ంగ్ ఈవింట్‌లో అత్యుత్తమ ప్రతిభ కనభరిచి ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. ఈ పతకంతో ఇప్పటివరకు 14 రాష్ట్రస్థాయి పతకాలు సాధించినట్లు సుభ్రమణ్యం తెలిపారు.

# సత్యదేవుని హుండీ ఆదాయం రూ. 1కోటి 20 లక్షలు

అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి హుండీలు మంగళవారం లెక్కించగా ఈ ఆదాయం 21 రోజులకు గాను నగదు రూ 1 కోటి 20 లక్షల 61 వేల 408 లు , బంగారం 038 గ్రా , వెండి 975 గ్రా, కాగా యుఎస్ఎ డాలర్లు 90 యుఏఇ 125 దీనారాలు, క్వార్టర్ సెంట్రల్ బాంక్ 162 రియాద్ లు రద్దయిన పాత నోట్లు 85,500 రూ.లు లభ్యమయ్యాయి. ఈ హుండీల లెక్కింపులో దేవస్థానం ఈవో ఈరంకి.జగన్నాధరావు, చైర్మెన్ ఐవి రోహిత్, పాలకి మండలి సభ్యులు ,దేవస్థానం సిబ్బంది, ఆలయ అధికారులు,వ్రత పురోహితులు తదితరులు పాల్గొన్నారు.

# మైక్యూర్ ఆసుపత్రి నందు ఉచిత వైద్య సేవలు



విశాఖపట్నం: మొదటి సంవత్సర వార్షికోత్సవం సందర్భంగా విశాఖపట్నంలో జిల్లా పరిషత్ మరియు జగదాంబ జంక్షన్ వద్ద గల మైక్యూర్ ఆసుపత్రి వారు ప్రజలకు ఉచిత వైద్య సేవలను కల్పిస్తున్నట్టు ఆసుపత్రి నిర్వాహకులు అన్నారు. ఇందులో భాగంగా కిడ్నీ ( నెఫ్రోలోజి ) సమస్యలతో బాధపడుతున్నటువంటి చిన్నారులకు మరియు చంటి పిల్లలల నందు శస్త్ర చికిత్సలు కొరకు ఉచిత కన్సల్టేషన్ ను ప్రజలకు ఈ నెలాఖరువరకు అందజేస్తున్నామని తెలిపారు. ఈ అవకాశము పొందుటకు 7702432111 కు కాల్ చేసి అపాయింట్మెంట్ తీసుకోగలరని తెలిపారు. చంటి పిల్లలలో పెరుగుతున్న కిడ్నీ / ఇతర రోగాలు పెరుగుతున్న నేపథ్యంలో ఈ తరహా వైద్య సేవలను ప్రజలకు అందిస్తున్నామని తెలిపారు.

# డెంగీ వ్యాధీ నివారణకు మందుల పంపిణీ

యానాం : స్థానిక రీజియన్సీ పబ్లిక్ స్కూల్‌లో డిఐఎస్ఎం అండ్ హెచ్ యానాం ఆధ్వర్యంలో విద్యార్థులకు డెంగీ వ్యాధీ నివారణకు హెూమియెూ వైద్యులు డాక్టర్ స్టాన్లీ షివెన్ డాక్టర్ గ్లోరి కుమార్‌లు పంపిణీచేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన అవగాహన సభలో వారు మాట్లాడుతూ డెంగీ వ్యాధిపట్ల విద్యార్థులు అప్ర మత్తంగా వ్యవహరించాలని పరిసరాల పరిశుభ్రత తప్పనిసరిగా పాటించాలన్నారు. డెంగీ లక్షణాలు జాగ్రత్తలు తదితర విషయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా యూప్ థెరిపి 200 అనే మందులు డ్రీమ్ పబ్లిక్ స్కూల్‌లో సుమారు 750 మంది విద్యార్థులకు, 50 మంది నాన్‌టీచింగ్ స్టాప్‌కు అందచేశారు. అదేవిధంగా వివేకానందా పబ్లిక్ స్కూల్‌లో 364 మందికి, రిజియన్సీ పబ్లిక్ స్కూల్‌లో 1150 మందికి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అయుర్వేద వైద్యులు డాక్టర్ రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

# పంటకోత ప్రయోగాలలో ఆశాజనకంగా దిగుబడులు

ఆలమూరు : మండల కేంద్రం ఆలమూరులో గొలుగూరి భీమిరెడ్డి పొలంలో మంగళవారం సహాయ వ్యవసాయ సంచాలకులు సిహెచ్.కె.వి. చౌదరి ఆధ్వర్యంలో పంటకోత ప్రయోగం 5×5 మీటర్లులో నిర్వహించగా 17.350 కేజీలు రావడంతో ఎకరానికి సుమారు 37 బస్తాలు దిగుబడి వస్తుందని నిర్ధారించడం జరిగింది. ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల వ్యవసాయాధికారి కె.వి.ఎన్.రమేష్ కుమార్ మాట్లాడుతూ మండలంలో మొత్తం 70 పంటకోత ప్రయోగాలు చేయవలసి వుండగా ఇప్పటివరకు 43 పంటకోత ప్రయోగాలు నిర్వహించడం జరిగిందని, దీనిని బట్టి సరాసరి 17.480 కేజీలు రాగా అది ఎకరానికి సుమారు 38 దిగుబడి వస్తుందని ఆయన వివరించారు.

# దళిత ప్రగతి ఐక్య సంఘ సమావేశం



అన్నవరం: తూ.గో.జిల్లా అన్నవరం శ్రీ శారదా విద్యాలయం లో జరిగిన దళిత ప్రగతి ఐక్య సంఘ సమావేశంలో తుని,ప్రత్తిపాడు నియోజక వర్గాల దళిత ప్రగతి ఐక్య సంఘ ప్రతినిధుల సమావేశం లచ్చిరెడ్డిపాలెం గ్రామ సర్పంచి బత్తిన.అప్పారావు అధ్యక్షతన మంగళవారం జరిగింది. ఈ సమావేశంలో బాబా సాహేబ్ డా.బి.ఆర్ అంబేద్కర్ యెక్క ఆశయములు, సిద్ధాంతాలు యువతరం దళితులకు సిద్ధం చేయాలన్నారు. అయితే దళితులపై జరుగుచున్న అత్యాచారాలు, కుల వివక్షతపై దళితులు అందరూ ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. అలాగే రెండు నియోజకవర్గాలలోని దళిత ఎమ్ పి టి సి లు, సర్పంచులపై అగ్రవర్ణముల వారు చిన్న చూపు చూస్తున్నారని ఇకపై అది సహించేది లేదని అన్నారు. ఇకపై గ్రామ స్థాయి, మండల స్థాయి, నియోజకవర్గం స్థాయిలో దళిత ప్రగతి ఐక్య సంఘం కార్యవర్గాన్ని పునరుద్ధరణ చేసి రానున్న రోజులలో దళిత సఘం బలోపేతానికి కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో బత్తిన అప్పారావు, న్యాయవాది రాజాల చిట్టి బాబు, పలివెల.సతీష్, పెయ్యాల సత్యారావు, పిల్లి.బాబ్జి, శివకోటి.ప్రకాష్, ఎస్.అగ్రహారం సర్పంచి రాజారత్నం, ముమలగపుడి సర్పంచి ఆశక.రాందాసు, కాపారపు.అప్పారావు, పారుపాక సర్పంచి కాకం పంపయ్య, తాటిపాక. సింహచలం, గంగరాజు, సూరిబాబు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధి టిడీపీతోనే సాధ్యం

**- కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మిసత్యనారాయణమూర్తి**

**టిడిపిలోకి చేరిన పెంకె తదితరులు**



కాకినాడ : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలోనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని, గ్రామాల స్వయం సమృద్ధికి నాయకులు, ప్రజలు తోడ్పటునందించాలని కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణ మూర్తిలు పిలుపు నిచ్చారు. మంగళవారం వలసపాకల గ్రామ కమిటి వైసిపీ అధ్యక్షుడు పెంకె వీరబాబుతో పాటు అదే గ్రామానికి చెందిన సుమారు 70 మంది నాయకులు రూరల్ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణల సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనంతలక్ష్మి సత్యనారాయణ మూర్తిలు మాట్లాడుతూ రూరల్ నియోజకవర్గం సర్వతో ముఖాభివృద్ధికి పాటుపడాలని, సిఎం చంద్ర బాబు ఆశయాలను అనుసరించి నాయకులు పని చేయాలని పిలుపునిచ్చారు.

కొత్తగా పార్టీలోకి చేరిన నాయకులు, పాత నాయకులు సమన్వయంతో కలిసి గ్రామ అభివృద్ధే ధ్యేయంగా పనిచేయాలని సూచించారు. మేడిశెట్టి చంద్రరావు, కొప్పిశెట్టి సింహాచలం, దంగేటి గోవింద రాజు, పిల్లి అప్పారావు, పాలిక రమణ తదితరు లు టిడిపీ పార్టీలో చేరినవారిలో ఉన్నారు.

# ఇంటింటికి టిడిపీలో ఎమ్మెల్యేను నిలదీసిన ప్రజలు

తాళ్లరేవు : గ్రామాల్లో త్రాగునీరు లేక రహదారుల అభివృద్ధిచేయక అనేక ఇబ్బందులు పడుతున్నా పట్టించుకొనే నాధుడే కరువయ్యాడని ఇంటింటికి టిడీపీ కార్యక్రమంలో ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజును ప్రజలు నిలదీసారు. ప్రజా సమస్యలను తెలుసుకునేందుకు టిడిపీ నిర్వహిస్తున్న ఇంటింటికి కార్యక్రమం కోరంగి పంచాయతీలో జరిగింది. పలువురు మహిళలు అడుగడుగునా నేతలకు అడ్డుతగిలారు.

కోరంగి పంచాయతీ పరిధీలో చాలా ప్రాంతాలో త్రాగు నీరు పూర్తిస్థాయిలో సరఫరాకాక ప్రతిరోజు అనేక ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు. ఎంతోకాలంగా రహదారులను అభివృద్ధి చేయడంలో ప్రజా ప్రతినిధుల నిర్లక్ష్యం వలన ఎన్నో అవస్థలు పడుతున్నామని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై ఆయన సమాధానం ఇస్తూ తాను ప్రజా ప్రతినిధిగా ఎన్నికైననాటి నుండి చాలా ప్రాంతాలో త్రాగు నీటి సమస్య పరిష్కరించానని, రహదార్లు అభివృద్ధిచేసానని త్వరలోనే మీప్రాంత సమస్యలను కూడా పరిష్కరిస్తానన్నారు. అనేకసార్లు అడిగినా ఇలానే చెప్పుతున్నారని మా సమస్యలు పరిష్కారం కావడంలేదని మహిళలు ఆవేదన వ్యక్తంచేశారు.

సీతారాంపురంలోని రూ. 7 లక్షలతో నిర్మించిన అంగన్‌వాడి భవనాన్ని ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు ప్రారంభించారు. అలాగే నలుగురు లబ్ధిదారులకు ట్రాక్టర్లు పంపీణీచేశారు. డ్వాక్రా గ్రూపు మహిళకు రుణాలు మంజూరుచేశారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌డిపి టేకుమూడి అనంతలక్ష్మీ, జడ్‌పిటిసి సభ్యురాలు పి. రామలక్ష్మీ, డి. బాబి, యు. వెంకటేశ్వరరావు, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చొప్పెల్ల పాఠశాలలను పరిశీలించిన ఎం.ఈ.ఓ.



ఆలమూరు : మండల పరిధి చొప్పెల్ల ఎంపిపి మెయిన్ పాఠశాలను మంగళవారం ఎం.ఈ.ఓ. ఎన్. రామచంద్రరావు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాలలోని మౌళిక సదుపాయాలు బాత్‌రూమ్స్, మంచినీటి సదుపాయాలు పరిశీలించి, బాత్‌రూమ్ నుండి వాటర్ బయటకు వెళ్లపోవడం గమనించి ఆ నీటిని రోడ్డు ప్రక్కన వున్న పంచాయితీ డ్రెయినులోనికి వెళ్ళేలోగా పైపులు ఏర్పాటు చేయాలని సూచించారు. మధ్యాహ్న భోజనం పథకాన్ని కూడా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో హెచ్.ఎమ్. చిట్టెమ్మ, ఉపాధ్యాయులు ఎ.ఎస్.ఎన్.మూర్తి, ఎన్. సరోజిని, స్వర్ణలత, సిఆర్‌పి శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

# డి.సి.ఐ. ప్రవేటీకరణ నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలి

విశాఖపట్నం : డ్రెడ్జింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(డిసిఐ)లోని మొత్తం వాటాలను ప్రయివేటు వ్యక్తులకు అమ్మాలని కేంద్ర క్యాబినెట్ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ అఖిలపక్ష కార్మికసంఘాలు, ఉద్యోగఫెడరేషన్ల ఆధ్వర్యంలో మంగళవారం జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద ధర్నా జరిగింది.

ఈ ధర్నానుద్దేశించి వక్తలు మాట్లాడుతూ డ్రెడ్జింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (డిసిఐ) విశాఖ కేంద్రంగా 1976లో ఏర్పడినప్పటి నుండి లాభాలతో నడుస్తున్నదని, 28కోట్లు రూపాయల మూలధనంలో ప్రారంభించిన డిసిఐ యొక్క ఆస్తులు ఈరోజు సమారు 5వేల కోట్ల రూపాయలు పైబడే ఉన్నయన్నారు. ఇప్పటికు 26.53శాతం వాటాలు గతంలోనే విక్రయించాలని, ఇప్పుడు మిగిలిన 73.47శాతం వాటాలు మొత్తాన్ని కేవలం 1400 కోట్ల రూ॥లకు ప్రయివేట్ వ్యక్తులకు అమ్మేయడాన్ని తీవ్రంగా విమర్శించారు. ఈ మధ్యనే డిసిఐ సుమారు 100కోట్లు వెచ్చింసి ప్రధాన కార్యాలయం నూతన భవనాన్ని కూడా హెచ్‌బికాలనీ(సీతమ్మధార) వద్ద నిర్మించుకుంటున్నది. మన రాష్ట్రంలో అంతర్వేది వద్ద 800 కోట్ల రూపాయల పెట్టుబడితో డ్రెడ్జింగ్ ఇనిస్టిట్యూట్ మరియు డ్రెడ్జింగ్ హార్బర్ ఏర్పాటు చేయుటకై మన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో డిసిఐ ఒప్పందం చేసుకుంది. ఇప్పుడు డిసిఐని ప్రయివేటు వ్యక్తులకు అమ్మేయడంతో ఈ ప్రాజెక్టు లేకుండా పోయే ప్రమాదం వుంది. దీని వల్లన మన రాష్ట్ర ప్రయోజనాలు కూడా దెబ్బతింటాయి. అంతే కాకుండా విశాఖ బీచ్ కొతను నివారించడానికి బీచ్ నరీస్‌మెంట్ పనులను కూడా డిసిఐ రెగ్యులర్‌గా చేస్తున్నది. డిసిఐని ప్రయివేట్‌వ్యక్తులకు అమ్మడం వలన విశాఖ అభివృద్ధికి, రాష్ట్ర ప్రయోజనాలకు కూడా తీవ్ర నష్టం. కనుక మన రాష్ట్ర ముఖ్యమంత్రి జోక్యం చేసుకొని డిసిఐని ప్రభుత్వరంగంలో కొనసాగించేలా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేసారు. స్థానికంగా వున్న ఎం.పి, ఎంఎల్‌ఏలంతా ప్రయివేటీకరణ ఆపించేలా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని డిమాండ్ చేసారు. లేనట్లయితే కార్మికులు, ఉద్యోగులతో పాటు ప్రజానీకాన్ని కలుపు కొని పెద్ద ఎత్తున ఉద్యమిస్తామన్నారు.

దేశంలోనే మేజర్ పోర్టులు మరియు ఇండియన్ నేవికి అవసరమైన డ్రెడ్జింగ్ పనులు చేస్తూ డిసిఐ కీలకపాత్ర పోషిస్తుందన్నారు. ప్రపంచంలోనే మొదటి 10 డ్రెడ్జింగ్ సంస్థలలో డిసిఐ ఒకటిగా ఎదిగిందన్నారు. గత 10సంవత్సరాల కాలంలో డివిడెండ్లు, పన్నుల రూపంలో 213కోట్ల రూపాయిలు కేంద్ర ప్రభుత్వానికి చెల్లించింది. ఇట్లాంటి సంస్థను ప్రయివేటీకరణ చేయడం వలన ఇందులో పనిచేస్తున్న సుమారు 950మంది ఉద్యోగులు, కార్మికులు రోడ్డున పడతారన్నారు. కార్మికులు, ఉద్యోగులకు, విశాఖ అభివృద్ధికి, రాష్ట్ర, దేశ ప్రయోజనాలకు నష్టకరమైన డిసిఐ ప్రయివేటీకరణ ఉపసంహారించుకోవాలని కేంద్ర ప్రభుత్వానికి డిమాండ్ చేసారు. సానుకూలమైన నిర్ణయం కేంద్ర ప్రభుత్వం నుండి రానట్లయితే ఉద్యమాన్ని ఉదృతం చేస్తామని హెచ్చరించారు.

ఈ ధర్నాలో సిఐటియు నాయకులు శ్రీ వి.ఎస్.పద్మనాభరాజు, ఎఐటియుసి నాయకులు బి.సిహెచ్.మసేన్, హెచ్ఎంఎస్ నాయకులు రాంమూర్తి, పార్వర్డ్ సీమెన్స్ ఆఫ్ ఇండియా(సిఐటియు) ఆలిండియా ప్రధానకార్యదర్శి మనోజ్‌యాదవ్, స్టీల్‌ప్లాంట్ యూనియన్ నాయకులు శ్రీనివాసరావు, హెచ్‌పిసిఎల్ యూనియన్ నాయకులు సత్యన్నారాయణ, షిప్‌యార్డు యూనియన్ ప్రసాద్, జివిఎంసి ఎంప్లాయీస్ యూనియన్ ప్రధానకార్యదర్శి పి.వెంకటరెడ్డి, డిసిఐ నాన్ ఎగ్జిక్యూటివ్ ఎంప్లాయీస్ యూనియన్(సిఐటియు) ప్రధానకార్యదర్శి ఎన్.నర్సింగరావు, పాల్గొని మాట్లాడారు. అధిక సంఖ్యలో ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు.

# చిత్రభాను

## పునరాగమనం?



మహిళా పాత్రల్ని శక్తివంతంగా ఆవిష్కరిస్తుంటారు దర్శకుడు త్రివిక్రమ్. ముఖ్యంగా సీనియర్ కథానాయికల్ని తన సినిమాల్లో కీలక పాత్రలో నటింపజేస్తుంటారు. అత్తారింటికి దారేదిచిత్రంలో అత్త పాత్రలో నటించిన నదియా అందరికి గుర్తుండిపోయిన విషయం తెలిసిందే. ఇదిలావుండగా త్రివిక్రమ్ తాజా చిత్రంలో మరో సీనియర్ నాయిక టబు నటించబోతున్నట్లు తెలిసింది. ఎన్టీఆర్ కథానాయకుడిగా త్రివిక్రమ్ దర్శకత్వంలో ఓ చిత్రం తెరకెక్కనుంది. ఇటీవలే పూజా కార్యక్రమాలు జరిగాయి. ఈ సినిమాలో టబు ఓ కీలక పాత్రలో నటించనున్నట్లు సమాచారం. చిత్రబృందం ఆమెతో సంప్రదింపులు జరిపిందని, కథ నచ్చడంతో ఈ సినిమాలో నటించడానికి టబు సుముఖంగా వుందని తెలుస్తున్నది. పాండురంగడు తర్వాత టబు మరే తెలుగు చిత్రంలోనూ నటించలేదు. హారిక అండ్ హాసిని క్రియేషన్స్ పతాకంపై ఎస్.రాధాకృష్ణ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. వచ్చే ఏడాది సెట్స్‌మీదకు వెళ్లనుంది.

## డైరెక్టర్ వేధించేవాడు

సినిమా ఇండస్ట్రీలో హీరోయిన్లు సెక్సువల్ వేధింపులు ఎదుర్కొంటున్న అంశం తరచూ వింటూనే ఉన్నాం. హాలీవుడ్లో ప్రముఖ నిర్మాత హార్వీ వెయిన్‌స్టన్ వ్యవహారం వెలుగులోకి వచ్చిన తర్వాత అలాంటి వ్యక్తుల వల్ల తాము ఎదుర్కొన్న సెక్సువల్ వేధింపుల గురించి పలువురు నటీమణులు ఓపెన్ అవుతున్నారు. తాజాగా బాలీవుడ్ నటి స్వర భాస్కర్ తనకు ఎదురైన సెక్సువల్ వేధింపుల గురించి ఓ ఆంగ్లపత్రికతో పంచుకుంది. తాను సినిమా రంగానికి వచ్చిన కొత్తలో ఓ దర్శకుడి వల్ల ఎదుర్కొన్న సెక్సువల్ హరాస్మెంట్ గురించి ఆమె గుర్తు చేసుకున్నారు. అయితే ఆ దర్శకుడి పేరు మాత్రం ఆమె బయట పెట్టలేదు. కొన్ని సినిమా షుటింగ్స్ జరిగే సెట్స్ లో పరిస్థితి చాలా దారుణంగా ఉంటుంది. అక్కడ పైస్థాయిలో ఉండేవారిలో ఫ్యూడల్ భావాలు ఉంటాయి. లైంగిక వేధింపులు సర్వసాధారణంగా జరుగుతుంటాయి. ఇలాంటి విషయాల్లో బాధితులు నోరు మెదపకుండా ఉంటారన్న సంగతి అక్కడున్న అందరికీ తెలుసు.... అని స్వరభాస్కర్ చెప్పుకొచ్చారు. నా కెరీర్ తొలినాళ్లలో ఓ సినిమా షుటింగ్ కోసం 56 రోజులు అవుట్ డోర్ వెళ్లాల్సి వచ్చింది. ఆ సమయంలో చిత్ర దర్శకుడు నన్ను వేధించేవాడు. రోజంతా నటించడం లేదని తిడుతూ, రాత్రయ్యేసరికి తన గదికి రమ్మని పిలుస్తుండేవాడు. సీన్ గురించి మాట్లాడాలని చెబుతూ మద్యం తాగి వచ్చేవాడు.... అని స్వర భాస్క గుర్తు చేసుకున్నారు. నా వద్ద ఎప్పుడూ ప్రేమ, సెక్స్ గురించి మాట్లాడేవాడు. కౌగిలించుకోవాలని అడిగేవాడు. చాలా భయం వేసేది. అతడి మనసులోని చెడు ఉద్దేశ్యం అర్థమై సీరియస్‌గా వార్నింగ్ ఇచ్చాను. విషయం ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ కు చెప్పడంతో నాకు రక్షణ కల్పించారు... అని స్వర భాస్కర్ అప్పటి విషయాలను గుర్తు చేసుకున్నారు. మహిళలు ఎప్పుడూ ఆత్మవిశ్వాసంతో ఉండాలి.






## కూతురు వెడ్డింగ్ రిసెప్షన్

సౌతిండియాలో ప్రముఖ నటుల గురించి చెప్పుకుంటే అందులో టాప్ లిస్టులో ఉండే హీరో విక్రమ్. విక్రమ్ కూతురు అక్షిత వివాహం ఇటీవల చెన్నైలో జరిగింది. కరుణానిధి ముని మనవడు మనురంజిత్, అక్షిత ప్రేమించుకున్నారు. పెద్దల అంగీకారంతో పెళ్లి చేసుకున్నారు. పెళ్లి వేడుక చాలా సింపుల్‌గా జరింది. అక్షిత-మనురంజిత్ వెడ్డింగ్ రిసెప్షన్ పాండిచ్చేరిలోని సంఘమిత్ర కన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహించారు. ఈ వేడుకకు రాజకీయ, సినీ ప్రముఖులు, అభిమానులు హాజరయ్యారు. ఈ వెడ్డింగ్ రిసెప్షన్ వేడుకలో అభిమానుల కోరిక మేరకు విక్రమ్ హో బటర్‌ఫ్లై' అనే పాటను పాడారు. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో హల్ చల్ చేస్తోంది.



తెలంగాణ పర్యటనలో భాగంగా వరంగల్ భద్రకాళి దేవాలయంలో విశేష పూజలు నిర్వహిస్తున్న విశాఖ శ్రీ శారదాపీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతీ మహా స్వామి. చిత్రంలో ఉత్తర పీఠాధిపతి బాలస్వామి, తదితర స్వామి వారి శిష్యబృందం

## వివిధ కోర్సులో ఉచిత శిక్షణ

అమలాపురం: జిల్లాలో కలెక్టర్‌చే ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన కౌశల్ గోదావరి కార్యక్రమంలో భాగంగా ఎ.సి., రిఫ్రిజిరేటర్ మెకానిజం, కంప్యూటర్ హార్డువేర్ కోర్సులలో ఉచితంగా శిక్షణ ఇవ్వడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ సిహెచ్‌వి బాపిరాజు తెలిపారు. శిక్షణ ఏడు రోజులు ఇవ్వడం జరుగుందని, ఆశక్తిగల అభ్యర్థులు స్త్రీ శక్తి భవనంలో సంప్రదించాలని, 8వతేదీనుండి శిక్షణ ప్రారంభం అవుతుందని,మరిన్ని వివరాలకు 8341150277, 9441847593 నెంబర్‌లను సంప్రదించాలని మున్సిపల్ కమీషనర్ కోరారు.

## డిజిటల్ క్లాస్ రూమ్‌లో ఎంతో విజ్ఞానం

కోటవురట్లః డిజిటల్ క్లాస్ రూమ్‌లు ఎంతో విజ్ఞానాన్ని ప్రసాదిస్తాయని మండల నోడల్ అధికారి డా.వి.శ్రీధర్ అన్నారు. లింగాపురం గ్రామంలో డిజిటల్ క్లాస్ రూమ్ తరగతిని ఆయన పరిశీలించారు. పిల్లలకు నాణ్యమైన గుణాత్మక విద్యను అందివ్వాలన్నారు. అదే విధంగా షోక విలువలతో కూడిన ఆహారంతో పాటు పరిశుభ్రమైన తాగునీరు అందివ్వాలన్నారు. విద్యార్థులకు శారీరక శ్రమకై వివిధ ఆటలు ఆడించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నర్సింగరావు ఉన్నారు.

## వినియోగదారునికి షాక్!

### భారీగా పెరగనున్న పెట్రోల్, డీజీల్ ధరలు



న్యూఢిల్లీ: పెట్రోల్, డీజీల్ ధరలు పెరగనున్నాయి. అంతర్జాతీయంగా క్రూడ్ ఆయిల్ ధరలు భారీగా పెరుగుతున్నాయి. దీన్ని దృష్టిలో ఉంచుకొని పెట్రోల్, డీజీల్ ధరలు పెరిగే అవకాశాలున్నాయని నిపుణులు ప్రకటించారు. మంగళవారం మెట్రోనగరాల్లో పెట్రోల్, డీజిల్ ధరలు లీటరుకు 10-12 పైసల చొప్పున పెరిగాయి. రోజువారీ ధరల సమీక్ష కింద ఉదయం 6 గంటలకు మారిన ధరల ప్రకారం ఢిల్లీలో లీటరు పెట్రోల్ ధర రూ.69.8, కోల్‌కత్తాలో రూ.72.55, ముంబైలో రూ.76.9, చెన్నైలో రూ.72.35గా ఈ ధరలు సోమవారం నాటిధరలతో పోలిస్తే 11-12 పైసలు అధికం. అదేవిధంగా ఢిల్లీలో లీటరు డీజిల్ ధర రూ.58.26, కోల్‌కత్తాలో రూ.60.92, ముంబైలో రూ.60.98, చెన్నైలో రూ.61.36గా ఉన్నాయి. సోమవారం రేట్లతో పోలిస్తే డీజిల్ ధరలు కూడా లీటరుకు 10-11 పైకి ఎగిశాయి. ఈ నెల మొదటి నుంచి లీటరు పెట్రోల్ ధరలు 65-71 పైసల చొప్పున పెరిగాయి. డీజిల్ ధరలు 56-60 పైసలు చొప్పున పెరిగాయి. 2017 జూన్ 16 నుంచి అంతర్జాతీయ క్రూడ్ ఆయిల్ ధరలకు అనుగుణంగా ప్రతి రోజూ పెట్రోల్, డీజిల్ రేట్లను సమీక్షిస్తున్న సంగతి తెలిసిందే. రోజువారీ ధరల సమీక్ష ప్రకారం అంతర్జాతీయ ఆయిల్ ధరల్లో మార్పులను వెనువెంటనే వినియగదారులకు చేరవేయలన్నది ప్రభుత్వ ఉద్దేశ్యం. అయితే ఇటీవల కాలంలో అంతర్జాతీయంగా ఆయిల్ ధరలు పెరగడం తప్ప, తగ్గడం లేదు. ఈ క్రమంలో దేశీయంగా కూడా చమురు ధరలు మోతెక్కిస్తున్నాయి. అంతర్జాతీయంగా ఆయిల్ ధరలు 2015 జూన్ నాటి గరిష్ట స్థాయిలను నమోదుచేస్తున్నాయి. బ్రెంట్ క్రూడ్ ఫ్యూచర్స్ 3.5 శాతం పెరిగి 64.23 డాలర్లుగా నమోదైంది.

# హిందూ ధర్మాన్ని పాటించండి

- ఆచరించండి.. ప్రోత్సహించండి.. విస్తృతపరచండి
- వైదిక విజ్ఞాన విపంచిలో అందరూ సభ్యులుకండి
- మానవ సేవే మాధవ సేవగా భావించండి
- సంస్థ అధ్యక్షుడు డా. పైడి వెంకట రమణమూర్తి




విశాఖపట్నంః ప్రతీ ఒక్కరు హిందూ ధర్మాన్ని అనుసరించి, ఆచరించి, తెలియపరిచి తరించాలని వైదిక విజ్ఞాన విపంచి ధార్మిక సేవా సంఘం అధ్యక్షుడు వెంకట రమణ మూర్తి ఒక ప్రకటనలో తెలియజేశారు. ఇందుకోసం గూగుల్ ప్లే స్టోర్‌లో టెలిగ్రాం యూప్ ఇన్‌స్టాల్ చేసి మన హైందవ వైదిక ధార్మిక సేవా సంస్థ విపంచి టెలిగ్రాం అసోసియేషన్ లింక్ https://t.me/vipanchivizag లో సభ్యులుగా చేరాలని కోరుతున్నామన్నారు. ప్రతీ హిందువూ ఇందులో చేరాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆయన నొక్కి వక్కాణించారు. తరతరాలుగా వస్తున్న హిందూ సాంప్రదాయాన్ని, ఆచారాన్ని పాటిద్దామని అన్నారు. కాలానుగుణంగా వింతపోకడలతో స్వధర్మాన్ని విడిచిపెట్టి పరధర్మమే గొప్పదని తలంచి నేటి సగటు మానవుడు అన్య మత సాంప్రదాయంపట్ల ఆకర్షితులు కావడం ఎంతో విచారకరమన్నారు. సర్వం ఈశ్వరమయం, సర్వేజనాఃసుఖినోభవంతు అన్న వేదవాక్కుల వలన మన హిందూ ధర్మాచరణ ఎంత విస్తృతమైనదో, దాని పరమార్థం ఏమిటో ఇట్టే అర్థమౌతుందని అదే మన హిందైవ సాంప్రదాయ గొప్పదనమని పేర్కొన్నారు. ఇదే పంథాలో అన్యమత ప్రచారాలను, వాటి దాడులను కూడా సమర్థవంతంగా తిప్పికొట్టగలిగి నిలబడడం ద్వారా మన గొప్పదనాన్ని చాటుకున్నామన్నారు. నూతన మాధ్యమాల ఆవిష్కరణ ఎన్ని జరిగినా కొంతమంది పండితులు పామరులకు అర్థమయ్యే రీతిలో తమ దినచర్యగా ఎంత ఉద్భోధ చేసినా వాటిని వినటం వరకే పరిమితం చేస్తున్నారు తప్ప ఆచరించడంలో రిక్తహస్తులవుతున్నారు. వైదిక విజ్ఞాన విపంచి విశాఖపట్నం వారు టెలిగ్రాం అనే సామాజిక చాటింగ్ గ్రూప్‌ని చానల్‌గా మార్చి ప్రతి రోజూ విశాఖ నగర ప్రజలకి ఒక భక్తి గీతం, పురాణ భాగవత, దేవాలయాల నిర్మాణ దర్శన ప్రాముఖ్యతను, ధర్మ సూక్ష్మాల సారాన్ని ఇతహాసాల సారాన్ని క్లుప్తంగా మలచి ప్రతీ రోజూ సందేశాల రూపంలో పంపి ప్రభావితులను చేయటానికి నడుంకట్టుకున్నది. ఈ సంస్థ అధ్యక్షుడు డా. పైడి వెంకట రమణ మూర్తి (కళా ఆసుపత్రి అధినేత), ఉపాధ్యక్షుడు హిమాంశు ప్రసాద్ (విశాఖ నగర శ్రీ వారి సేవా ముఖ్య ప్రతినిధి), కార్యదర్శి హరి భాను ప్రసాద్ సౌజన్యంలో గత నాలుగు సంవత్సరాలుగా అనేక ధార్మిక,సాంఘిక కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహిస్తున్నందులకు సంస్థ సభ్యులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. వేసవి కాలంలో నగరంలోని ముఖ్య కూడళ్లలో కళా హాస్పిటల్ అధినేత డా. రమణమూర్తి స్వీయ పర్యవేక్షణలో నిర్వహిస్తున్న స్వచ్ఛమైన ఆవుపాలను సేకరించి చలివేంద్రాల ద్వారా చల్లని మజ్జిగతోపాటు అందులో సుగంధభరిత ద్రవ్యాలను కూడా కలిపి ఉచితంగా పంపిణీ చేస్తున్నారు. అంతేకాక బీదాబిక్కీకి నూతన వస్త్రాలు, విద్యార్థినీ విద్యార్థులకు పుస్తకాల పంపిణీ, రోగులకు అవసరమైన మేరకు మందులు పంపిణీ చేయడం తదితర సేవా కార్యక్రమాలు చేపట్టడం ద్వారా మానవ సేవే మాధవ సేవ అనే సూక్తికి అసలైన అర్థాన్ని ఆచరించి చూపిస్తున్నారు. ఈ సేవా కార్యక్రమాల పూర్తి వివరాలకు www.vipanchivizag.org / www.vipanchivizag.info ని




జలదానం అన్నదానంతో సమానంగా భావించి వైదిక విజ్ఞాన విపంచి ఆధ్వర్యంలో కళా ఆసుపత్రి ప్రాంగణంలో వేసవికాలంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి సుగంధ భరిత జలప్రసాద వితరణ చేస్తున్న సంస్థ సభ్యులు

దర్శించవచ్చునన్నారు. నూతనంగా ప్రారంభింపబడిన ఈ విపంచి ఛానల్‌లో చేరటానికి మీరు చేయవలసినదల్లా గూగుల్ ప్లే స్టోర్‌లో టెలిగ్రాం యాప్‌ని ఇన్‌స్టాల్ చేస పైన ఇచ్చిన లింక్ https://t.me/vipanchivizag క్లిక్ చేసి జాయిన్ బటన్ నొక్కితే మీకు ఎప్పటికప్పుడు తాజా సమాచారం మీ మొబైల్‌లో సిద్ధంగా బట్వాడా అవుతుంది.

వీటిని తమకు అవకాశం ఉన్న కాలంలో చూసి ఆనందించి మన పూర్వికులు మనకి ప్రసాదించిన సంస్కృతిని కాపాడుకుంటూ ముందు తరాలకి అందిస్తారని, విపంచి సంస్థకి అన్ని విధాల అందరూ సహకరిస్తారని ఆ సంస్థ అధ్యక్షుడు రమణమూర్తి, ఉపాధ్యక్షుడు ప్రసాద్, ముఖ్య కార్యదర్శి హరిభాను ఒక ప్రకటనలో తెలిపారు.

## సిపిఎస్ రద్దుచేయాలి

అమలాపురం: కంట్రీబ్యూరీ పెన్షన్ స్కీమ్‌ను రద్దుచేసి పాతపెన్షన్ విధానాన్ని కొనసాగించాలని ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయి ధర్నా అమలాపురం తహశీల్దార్ కార్యాలయం వద్ద నిర్వహించినట్లు ఎఎస్‌డి ప్రసాదరావు తెలిపారు. రాష్ట్రంలో లక్ష్యా 84వేల మంది ఉద్యోగ, ఉపాధ్యాయ కుటుంబాలను వీధిన పడేలా చేసే సిపిఎస్‌ను రద్దుచేయాలని అన్ని ఉపాధ్యాయ సంఘాలు ఏక గొంతుతో నినాదాలు చేశాయి. ప్రభుత్వాలు సామాజిక బాధ్యతను విస్మరించడం తగదని పలువురు వక్తలు పేర్కొన్నారు. పెన్షన్ దయాధర్మంకాదనీ,పెన్షన్ పొందడం ఉద్యోగుల హక్కు అని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును అనుసరించి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని ఉపాధ్యాయులు కథం తొక్కారు. పిసిఎస్ అంతమయ్యే వరకూ దశల వారీగా పోరాటాన్ని ఉధృతం చేస్తామని నాయకులు ప్రకటించారు. అన్ని రాజకీయ పార్టీలు, ప్రభుత్వం స్పందించే విధంగా ఛలో అమరావతి కార్యక్రమాన్ని జయంప్రదం చేయాలని ప్యాప్టో పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమంలో పెంకే వెంకటేశ్వరరావు, కెవివి సత్యనారాయణ, పెన్నాడ శ్రీనివాసరావు, నల్లా రామకృష్ణ, జిబిఆర్ ప్రసాద్, కె సిద్ధార్థ ప్రసాద్, శిరోమణి, ఎ శ్రీనుబాబు, పివి గోపాల్, ఎంపి ఈశ్వరరావు, ఎం వెంకటేశ్వరరావులతోపాటు 300మంది ఉపాధ్యాయ ఉగ్యోగులు పాల్గొన్నారు.

## ఇందిరాగాంధీ జీవిత చరిత్రపై పోటీపరీక్ష



అమలాపురం: దివంగత ప్రధానీ ఇందిరాగాంధీ శతజయంతి ఉత్సవాల్లోభాగంగా విద్యార్థులకు ముమ్మిడివరంలోని ఎయిమ్స్ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహిస్తున్నట్లు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పంతం నానానీ ఒక ప్రకటనలో తెలిపారు. దేశ సమైక్యతకు దేశ సమగ్రతకు ఇందిరా చివరి రక్తం బొట్టువరకు ఈ దేశానికి ఆమె చేసిన సేవలపై విద్యార్థులక కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పోటీ పరీక్షలు ఆదివారం ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విజేతలకు బహుమతులు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని ఆమె కోరారు.



నరేంద్ర మోడీ
ప్రధానమంత్రి

# 125 కోట్ల భారతీయులు నల్లధనం, అవినీతిపై అలుపెరగని పోరాటం సాగించారు ... విజయం సాధించారు

## పెద్దనోట్ల రద్దు - చారిత్రాత్మకమైన, బహుముఖ విజయం

### భారతదేశంలో ఎన్నడూ లేనంత నల్లధనం వెలికితీత

దేశంలో జమ అయిన మొత్తం నగదులో దాదాపు 33 శాతం నగదును భారతదేశ జనాభాలో 0.00011 శాతం మంది జమ చేశారు.

టాక్స్ ప్రొఫైల్‌తో సరిపోలని స్థాయిలో నగదు డిపాజిట్లు ఉన్నటువంటి 17.73 లక్షల అనుమానాస్పద కేసులను గుర్తించడమైనది.

23.22 లక్షల బ్యాంకు ఖాతాలలో సుమారు 3.68 లక్షల కోట్ల రూపాయల డిపాజిట్లపై అనుమానం తలెత్తింది.

పెద్ద నోట్లు దాదాపు రూ. 6 లక్షల కోట్ల మేర తగ్గాయి.

### ఉగ్రవాదానికి, నక్సలిజానికి పెద్ద దెబ్బ

కాశ్మీర్‌లో రాళ్లు రువ్వే ఘటనలు క్రితం సంవత్సరంతో పోలిస్తే 75 శాతం తగ్గాయి

వామపక్ష తీవ్రవాద ఘటనలు 25 శాతం పైగా క్షీణించాయి.

7.62 లక్షల నకిలీ నోట్లు పట్టుబడ్డాయి

### పెద్ద ఎత్తున భారత ఆర్థిక వ్యవస్థ ప్రక్షాళన

నల్లధనం హవాలా లావాదేవీలు జరిపే డొల్ల కంపెనీల గుట్టురట్టు

మెరుపు దాడులు జరిపి, 2.24 లక్షల డొల్ల కంపెనీల మూసివేత

నోట్ల రద్దు అనంతర కాలంలో 35,000 డొల్ల కంపెనీలకు చెందిన 58,000 బ్యాంకు ఖాతాల్లో 17,000 కోట్ల రూపాయలను జమ చేయడం మరియు తీసుకోవడం జరిగింది

### బాధ్యతాయుతమైన చెల్లింపులు, పేదవారికి మెరుగైన ఉద్యోగాలు

కార్మికుల జీతాలు నేరుగా బ్యాంకు ఖాతాలో జమ

అదనంగా 1.01 కోట్ల మంది ఉద్యోగులు ఇపిఎఫ్ఓలో చేరారు

1.3 కోట్ల మంది శ్రామికులు ఇఎస్ఐసిలో నమోదు అయ్యారు - అందరికీ సామాజిక భద్రత మరియు ఆరోగ్య ప్రయోజనాలు కల్పించే దిశగా ఇదొక ముందడుగు.

### పన్నులు చెల్లించే వారి సంఖ్యలో ఇది వరకు ఎరుగని స్థాయిలో వృద్ధి

- కొత్తగా పన్నులు చెల్లించే వారి సంఖ్య2015-16లో 66.53 లక్షలు ఉండగా, 2016-17లో 26.6 శాతం అధికంగా 84.21 లక్షలకు చేరుకుంది.
- ఇ-రిటర్న్‌ల సంఖ్య 2016-17లో 2.35 కోట్లు ఉండగా, 2017-18లో 27.95 శాతం వృద్ధితో 3.01 కోట్లకు చేరుకుంది

### నగదు ద్వారా చెల్లింపులు తగ్గడంతో మెరుగైన ఆర్థిక వ్యవస్థ.

- డిజిటల్ లావాదేవీలు, 2016 ఆగస్టులో 87 కోట్లు ఉండగా, 2017 ఆగస్టులో 58 శాతం అధికంగా 138 కోట్ల వద్ద నిలిచాయి
- పిఓఎస్ యంత్రాలు మొదలైన నాటినుండి ఇప్పటి వరకు 15.11 లక్షల సంఖ్యలో ఉండగా, ఇందులో కొత్తగా 13 లక్షలకు పైగా పిఓఎస్ యంత్రాలను కేవలం ఒక సంవత్సర కాలంలోపల జోడించడమైనది

**పెద్దనోట్ల రద్దు వలన వడ్డీ రేటు తగ్గింపు, స్థలాల ధరల తగ్గింపు పట్టణ, స్థానిక సంస్థల ఆదాయం పెంపు వంటి అనేక లాభాలు కలిగాయి**

सत्यमेव जयते

**పెద్ద నోట్ల రద్దు ద్వారా మీరు ఏం పొందారు?**

మరింత సమాచారం కొరకు QR కోడ్‌ను స్కాన్ చేయండి

davp 22201/13/0007/1718